

# అభివృద్ధి ప్రధాత మంత్రి తుమ్మల

## 40 ఏళ్ల రాజకీయ జీవితం గడించిన తుమ్మల

అభివృద్ధి అంటేనే తుమ్మల అనే నానుడి

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన తుమ్మల

సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేసిన అనుభవం

నేడు మంత్రి తుమ్మలకు అభినందన సభ

ఏర్పాట్లు పూర్తిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 13, మే 2026 16 పేజీలు


**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాలలోకి వచ్చి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభ విజయవంతానికి ఆయన అభిమానులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

ఖమ్మం జిల్లా దమ్మపేట మండలం, గండుగలపల్లి గ్రామంలో తుమ్మల లక్ష్మయ్య, మాణిక్యమ్మ దంపతులకు తుమ్మల నాగేశ్వరరావు 1953 మే 20వ తేదీన జన్మించారు. ఆయనకు తుమ్మల జానకిరామయ్య, చెన్నారావులు సోదరులు. అదేవిధంగా



2వ పేజీలో...

## నీట్ యూజీ పరీక్షలు రద్దు

16వ పేజీలో...

# నమ్మితే.. నట్టేట్లో మునిగినట్టే.!

ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

రియల్ వ్యాపారాలు,చిట్టీలు, ఫైనాన్సులంటూ అమాయకుల నెత్తిన కుచ్చుటోపి

కోట్లల్లో వసూళ్లకు పాల్పడుతూ.. అక్రమ వ్యాపారాలు

ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోసాల చిట్టా

నేలకొండపల్లి పోలీసులు ఆశ్రయించిన బాధితులు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త :** కొందరు చేసేవి పేరుకే ప్రభుత్వ ఉద్యోగాలు.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వృత్తి నిర్వహించాల్సిన ఉద్యోగులు కొందరు ఖమ్మం జిల్లాలో రియల్ వ్యాపారాలు, చిట్టీలు, ఫైనాన్స్ ల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు అమాయకులను లక్ష్యంగా చేసుకొని అధిక వడ్డీలు ఇస్తామంటూ, వ్యాపారాల్లో భాగస్వాములు కావాలంటే కల్లబొల్లి కబుర్లు చెబుతూ అందిన కాడికి దండుకుంటున్నారు కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కేటుగాళ్లు.!!

### ఉద్యోగాలు చేస్తూ..రియల్ వ్యాపారాలు, చిట్టీలు

ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి అవుతూ.. ఖమ్మం జిల్లాలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చిట్టీలు నడుపుతున్నారు.గతంలోనూ ప్లాట్లు అపార్ట్మెంట్లు ప్రీ లాంచ్ ఓపెనింగ్



2వ పేజీలో...







## అశ్వాపురం ఎస్సీ కాలనీలో చోరీ

### ఐదు తులాల బంగారం,300 గ్రాముల అపహరణ

అశ్వాపురం,ప్రభాతవార్త,మే 12:



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చోరీ ఘటన కలకలం రేపింది. కాలనీకి చెందిన నలగట్ల వెంకన్న కుటుంబ సభ్యులు ఖమ్మంలోని బంధువుల ఇంట్లో జరిగిన కార్యక్రమానికి వెళ్లి సోమవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అనుమానం వ్యక్తం చేశారు. లోపలికి వెళ్లి చూడగా ఇంటి లోని బీరువాలను గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి అందులో భద్రపరిచిన సుమారు ఐదు తులాల బంగారం, 300 గ్రాముల వెండి ని అపహరించినట్లు గుర్తించారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అశ్వాపురం సి ఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గతంలో పశువుల అక్రమ రవాణా చేసిన వారిపై బైండోవర్ కేసులు

### పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

గతంలో పశువుల ను అక్రమంగా రవాణా చేసిన ముగ్గురిపై దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం బైండోవర్ కేసు నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు హాజరు పరిచారు పశువులు అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య తెలిపారు పశువులను అక్రమంగా కొనుగోలు చేసినా తరలించినా అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పశువుల అక్రమ రవాణా పై దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## రేణుకా చౌదరిని సన్మానించిన గుర్రం, మానుకొండ

తల్లాడ, మే 12, ప్రభాతవార్త



పార్లమెంట్ సభ్యురాలు రేణుకాచౌదరి కుటుంబ సభ్యులను పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఖమ్మం మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్‌లు సన్మానించారు. మామిడాల గ్రామంలో గారపాటిశ్రీధర్ చౌదరి, రేణుకా చౌదరి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీధర్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని వారిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. శ్రీధర్ చౌదరి కుటుంబం భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సుడా చైర్మన్‌ను సన్మానించిన గోపిగౌడ్

తల్లాడ, మే 12, ప్రభాతవార్త



సుడా చైర్మన్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌ను తల్లాడ మండల బిసి సెల్ నాయకులు రాయల గోపిగౌడ్ సన్మానించారు. హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు అంజనాపురం వచ్చిన దుర్గా ప్రసాద్‌ను గోపి గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేతేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### తల్లాడ మండలం నుండి భారీగా తరలివెళ్ళిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తల్లాడ, మే 12, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంజనాపురం ఆలయానికి నారాయణపురం, తల్లాడ, మల్లారం గ్రామాల నుండి భక్తులు నాలుగు కిలోమీటర్ల మేరా పాదయాత్ర నిర్వహించారు. నారాయణపురంకు చెందిన భక్తులు రాజకీయాలకతీతంగా పల్లకి మోసుకుంటూ పెద్ద సంఖ్యలో నినాదాలు చేసుకుంటూ తరలివెళ్ళారు. తల్లాడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ట్రాక్టర్‌పై విగ్రహాలను ఊరేగించారు. గంగదేవిపాడు గ్రామంలో కూడా కళ్యాణం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంజనాపురం వద్ద పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, రెడ్డెం నారాయణరెడ్డి, అంజనాపురం సర్పంచ్ నల్లగొర్ల రాధా, ఉప సర్పంచ్ కేతినేని చలపతి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, విద్యాసాగర్, నీరజా చౌదరి, తూము నరసింహారావు, గుండ్ల నాగయ్య, బొడ్డు శ్రీనివాసరావు, మొక్కా బసవయ్య, బొడ్డు సత్యం, రాయల రాము, సైదులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో చలివేంద్రం ప్రారంభం

ఏన్కూరు, మే 12, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చెందిన గాయత్రి హాస్పిటల్ గ్రామీణ వైద్యుడు కొలిశెట్టి నరేష్ చేతుల మీ దుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. కొలిశెట్టి నరేష్..రాజేశ్వరి దంపతులు 12వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఏన్కూరులోని గాయత్రి హాస్పిటల్ దగ్గర ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు..రహదారిపై ప్రయాణించే ప్రజలకు పెరుగుతో తయారు చేసిన కొలిశెట్టి నరే ష్ చేతుల మీదుగా చల్లని మజ్జిగను పంపిణీని చేశారు.గ్రామీణ వైద్యుడు కొలిశెట్టి నరేష్,రాజేశ్వరి దంపతులు మ రోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిస్తూ స్టీల్ గ్లాసులతో చల్లటి తాగునీటిని అం దించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పలు గ్రామాల నుంచి వందల మంది సంఖ్యలో ప్రయాణికులు మండల కేం ద్రానికి వస్తుంటారని..వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని నరేష్ తెలిపారు.

## అదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు

కారేపల్లి,మే 12: ప్రభాతవార్త



సింగరేణి మండల పరిధిలోని రామలింగాపురం (కారేపల్లి క్రాస్ రోడ్)లో గల బీఆర్ఎస్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు సిద్ధం శెట్టి చిన్న నాగయ్య తల్లి సిద్ధం శెట్టి వెంకట నరసమ్మ(54) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఫోన్ చేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్ లో వెంకట నరసమ్మ అంతక్రియలు జరగగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ముత్యాల వెంకట అప్పారావు పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు హాజరై మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యం చెప్పి ఓదార్చారు.

## ప్రమాదవశాత్తు సుబాబుల్ తోట దగ్ధం

కామేపల్లి, మే 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో గుత్తా వెంకటేశ్వర్లు కు చెందిసుబాబుల్ తోట మంగళవారం ప్రమాదవ శాత్తు దగ్ధమైంది.అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.సుబాబుల్ తోటలో రాలిన ఆకులకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దగ్ధమైంది.ఈ ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది,స్థానిక పోలీసులు హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకొని మంటల ను ఆర్పివేయడం జరిగింది. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

ఏన్కూరు,మే 12, ప్రభాత వార్త :

శ్రీరామునికి నమ్మినబంటు..సింధూర ప్రియుడు..వాయునందుడు సంజీవ పర్వతాన్ని ఒంటి చేతితో తీసుకువచ్చిలక్ష్మణ స్వామి ప్రాణాలను కాపాడిన హనుమాన్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.మం డల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయం నందు..గార్లఒడ్డు గ్రా మంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయం నందు..హిమాంనగర్ గ్రామంలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నందు.. తిమ్మారావు పేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయం నందు.. ఏనుకూరు గ్రా మంలోని శ్రీ కోదండ రామాలయం నందు..చెరువు కట్ట బజారులోని దక్షి ణ ముఖ క్తాంజనేయ స్వామి దేవాలయం నందు తదితర గ్రామాలలోని దేవాలయాలలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు సందర్భంగా దేవాలయాల ను సర్వాంగ సుందరంగా ప్రత్యేకంగా తీర్చి దిద్దారు.పవన్ సుత హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తెల్లవా రు జామునే భక్తులు ఇండ్లను శుభ్రపరచుకొని..తలంటు స్నానాలను ఆచరించి ఉదయమే పవన్ సుత హనుమాన్ స్వామి వారి దర్శనం కోసం భక్తులు నూతన దుస్తులు ధరించి దేవాలయాలలో బారులు తీరారు.ముఖ్యంగా హి మాంనగర్ గ్రామములోని..శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి..చెరువుకట్ట బజార్ లోని శ్రీ దక్షి ణ ముఖ భక్తాంజనే య స్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.సుప్రభాత సేవతో ప్రారంభమై ఉదయం గం:6:00ల నుంచి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి.ముందుగా గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనం..ద్రావిడ ప్రభంజన పారాయణం..మేళ తాళాలతో..మంగళ వాయిద్యాలు..వేద పండి తుల మంత్రోచ్ఛరణాల నడుమ శ్రీపంచముఖ ఆంజనేయస్వామి వారికి..ద్ క్షి ణ ముఖ భక్తాంజనేయ స్వామి వారికి ( వాయు పుత్రునికి) శ్రీరామ నామ స్మరణ నడుమ వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ పంచామృతలతో స్వామివారికి 51 కలశాలలోని పంచామృతాలు..పండ్ల రసాలు వివిధ జలాలు పంచామృతాలు, నమక చమక దశవిధ శాంతి మంత్రాలతో పాటు స్వామి వాళ్లకు సుగంధి ద్రవ్యాలతో అభిషేకాలు.. షాడశో పచార పూజ..తమలపాకు అ ర్చన,పత్ర పూజలను,శాస్త్రోక్తంగా జరిపించారు. వేద పండితులు నిర్వహించారు.స్వామి వార్ల అభిషేకాలు చూసి భక్తజనులు పులకరించి పోయారు.ఆంజనేయ స్వామి వార్లకు అష్టోత్తరం..తమలపాకులతో సహస్రనామార్చన..సిం ధూర అర్పణం మంగళ హారతి..విశేష అలంకరణ..సహస్రనా మార్చన..వెయ్యి తమలపాకులతో చిత్రన్నం,108 అ ప్పాలతో వడమాల సేవ..హనుమాన్ చాలీసా పారాయణం..పంచ కుండాత్మక హనుమత్ కవచ హవనం..మంత్ర పుష్పం..తీర్థ ప్రసాద వితరణ..తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వేద పండితులు నిర్వహించారు.ఉదయం 11:00 గంటలకు వేద మంత్రోచ్చారణాల మధ్య స్థాపి త దేవతారాధన, హోమం,సుందరకాండ పారాయణం,సహస్ర నామార్చనలు నిర్వహించారు.అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామికి.. దక్షి ణముఖ భక్తాంజనేయ స్వామికి వి శేష పుష్పాలంకరణ గావించారు. రామ భక్తుడిని మనసారా పూజిస్తే అన్ని రకాలుగా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.ఈకా ర్యక్రమంలో వేద పండితులు నల్లాని చక్రవర్తుల సాయి రవి కిరణ్,నల్లారి చక్రవర్తులు మంగాచార్యులు,మేడూరి కిర ణ్ చార్యులు మేడూరి కిషోర్ చార్యులు,మేడూరి రంగాచార్యులు, ఆలయకమిటీ సభ్యులు,భక్తులు,గ్రామస్తులు,త ది తరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఆమడ దూరంలో మేజర్ "పంచాయతీ"

- పాలకవర్గం ఏర్పడి 5 నెలలు కావస్తున్నా నేటికి పట్టింపులేని తనం
- నిధులు ఉన్న అభివృద్ధి శూన్యం
- ముంచుకొస్తున్న వర్షాకాలం సీజన్
- కాలయాపనకు కారణాలేంటి..
- సర్పంచి ఉప సర్పంచి మధ్య భిన్నాబిప్రాయలు
- ప్రజా సమస్యంపై స్పందన కరవు
- ఇప్పటికే పాలక వర్గంపై ప్రజల్లో అసంతృప్తి



**చర్ల,మే 12 ( ప్రభాతవార్త ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మేజర్ పంచాయతీకి ఓ విషిష్టత ఉంది.ఇక్కడ జరిగే వారపు సంత రాష్ట్ర వ్యాప్తంగా పేరుగడించింది.ఏడాదికి పంచాయితీ వేలం పాటలు దుకాణ సముదాయాల అద్దెలు ఇతర లావాదేవీల ద్వారా సుమారు కోటి రూపాయల నిధులు సమీకరిస్తుంది.అంతటి ప్రాముఖ్యత ఉన్న మేజర్ పంచాయతీ అభివృద్ధిలో ఆమడదూరం ఉంది.జిల్లాలో చిన్న చిన్న పంచాయతీలు నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే మేజర్ పంచాయితీ మాత్రం అబివృద్ధికి ఆమడదూరంలో నిలుస్తుంది అనడంలో అతియోశక్తిలేదు.దీనికి ప్రధాన కారణం గత రెండు దశాభ్ధాలు పాలక మండళ్ల పంచాయతీ అబివృద్దిని పరిచి వారి వారి వ్యక్తి గత అభివృద్ధికే పాడుపడ్డారన్న విమర్శలు లేకపోలేదు.గత పదేళ్ల పాలనలో పంచాయతీ సొమ్మను కోటి రూపాయల వరకు పాలకులు మింగిన ఆరోపనలు ఉన్నాయి.ఈ వ్యవహారాలపై ఎంక్వైరీలు జరిగిన దిగ మింగిన నిధులు రాబట్టిన సందర్భాలు లేవనే చెప్పవచ్చును...



### - అభివృద్ధిపై పట్టుకోల్పోతున్న పంచాయితీ

మేజర్ పంచాయతీ కాలక్రమంలో ఎంతో అభివృద్ధి సాదించాలి కానీ నేడు పాలక మండలి ఏర్పడి 5నెలలు కావస్తున్నా ఎటువంటి వృద్ధి కనబడటంలేదు.పంచాయితీలో నిధుల సమస్య ఉందా అంటే అటువంటి సమస్య కనబడటంలేదు.ఇటివల 15 ఫైనాన్స్ ( కేంద్ర ప్రభుత్వ నిధులు) ఫైనాన్స్ 30 లక్షల రూపాయలు, మర్కెట్ ఆశీల్ పశువుల సంత పంచాయతీ కాంప్లెక్స్ అద్దెల రూపంలో మరో 16 లక్షల రూపాయలు నిధులు సమకూరాయి.అట్టి నిధులతో ఈ 5 నెలల కాలంలో సాధారణ పనులు మినహ ఎటువంటి అభివృద్ధి పనులు చేసిన దాఖలు కన్పించడంలేదు.సుమారు 46 లక్షల రూపాయల నిధులు ఉన్నాయా..లేక ఖర్చుచేసారా అనే విషయం స్పష్టతరావాల్సి ఉంది.

### - ఎవరిదారి ... వారిదే

### - సర్పంచ్ ఉప సర్పంచ్ మధ్య బేదాబిప్రాయాలు...?

మేజర్ పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన 5 నెలల్లోనే సర్పంచి ఉప సర్పంచి మధ్య బిన్నభిప్రాయాలు మొదలైయ్యాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.పంచాయతీ వ్యవహారాలలో సర్పంచిని పక్కన పెట్టి ఉప సర్పంచి అన్నీతానై వ్యవహరిస్తున్నాడని ఇలా అయితే మీమెందుకు అని ఎటువంటి పనులు అయినా నాకు తెలియకుండా చేపట్టరాదని సర్పంచ్ పంచాయతీ సిబ్బందిని అదేశించినట్లు తెలిసింది.ఇరువురి మధ్య వచ్చిని బిన్న అభిప్రాయాలు తలెత్తడంతో ఇరువురు పంచాయతీ ని పట్టించుకోవడమే మానేసారన్న విమర్శలు లేకపోలేదు.పాలక వర్గం ఏర్పడిన 5 నెలల కాలంలో పంచాయితీ పాలన ఇలా ఉంటే ఇంకా ఏం అభివృద్ధిలోకి తెస్తారో వారికే తెలియాలి.

### - సమీపిస్తున్న గడువు..

వర్షాకాల సీజన్ ప్రారంభానికి ఇంకా 20 రోజులు మాత్రమే మిగిలిఉంది.మేజర్ పంచాయితీలో చేపట్టాల్సిన ముందుస్తు పనులు నేటికి మొదలు కాకపొవడంపై పంచాయతీ పాలక వర్గం ఎంత నిర్లక్షంగా వ్యవహరిస్తుందో అర్ధం అవుతుంది.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీలను మరిచారు. పట్టణ పరిధిలోని ప్రధాన వీధులు దుర్గందం వెద జల్లుతుంది.ఎక్కడ చూసినా చెత్తాచెదారం దర్శన మిస్తున్నాయి.గత మూడేళ్లుగా పంచాయతీ పరిధిలోని డ్రెయినేజీలు మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లుతుంది.ప్రధాన రహదారులపై డ్రైనేజిలను అక్రమించి అక్రమ కట్టడాలు కట్టడం వలన మురుగు నీరు నిల్వ ఉండి దోమలు శైర్య విహారం చేస్తున్నాయి.మురుగునీరు ఎటువెళ్లాలో తెలియని పరిస్థితి.ఇప్పటికే ప్రధాన రహదారుల వెంట ప్రయాణం నరకయాతనగా ఉంది. డ్రైనీజీలను అక్రమించి అక్రమ కట్టడాలు కట్టిన వ్యాపారులపై చర్యలు తీసుకొని మురుగునీరు నిల్వకుండా చూడాలని వర్షాకాల సీజన్ ప్రారంభం అవ్వకముందే మేజర్ లో చేపట్టాల్సిన అబివృద్ధి పనులపై పాలక వర్గం దృష్టి సారించి గ్రామాభివృద్ధికి కృషిచెయ్యాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథ అరెస్టుకు బీఆర్ఎస్ డిమాండ్

### - సారపాకలో నిరసన



**సారపాక, ప్రభాతవార్త:** ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం సారపాక ప్రధాన కూడలి వద్ద నిరసన తెలిపారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఫోక్సో వంటి కేసుల్లో పోలీసులు నిరక్ష్యం వహించకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహడ్ మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణలు చేశారు. మండల కేంద్రంలోని చరిత్రాత్మక శ్రీ రామభక్త హనుమాన్ ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ, అర్చకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారికి మహా అభిషేకం, పంచామృత ఫలాభిషేకం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి మహా అలంకరణ చేసి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం ఉదయం 7 గంటల నుంచి భక్తుల గోత్ర నామాలతో సామూహిక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముకులు,పెద్దలు పలువురు అతిథులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు భక్తిపూర్వకంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయం భక్తులతో కిటకిటలాడి హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.భక్తుల కోసం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారికి మహా మంగళ హారతితో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు సత్యవ్రత, వాసు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు విజయవంతంగా నిర్వహించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గొమ్మూరు కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో గాంధీనగర్ భాస్కర్ నగర్ విజయనగరంలోని ఆంజనేయస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల పరిసరాలు రామనామంతో హనుమ చాలీసాలతో మారుమోగాయి.

## క్రీడలు స్నేహభావాన్ని మానసిక ఉల్లాసాన్నిస్తాయి

### - ఆర్లగూడెంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన దుమ్ముగూడెం ఎస్ఐ రాజశేఖర్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామ పంచాయితీ లో కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను దుమ్ముగూడెం ఎస్ఐ రాజశేఖర్ మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని మానసిక ఉల్లాసాన్నిస్తాయన్నారు ఏజెన్సీ లోని ప్రతిభగల క్రీడాకారులను వెతికి తీయడంలో ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు యువత క్రీడాలతో పాటు విద్యలో కూడా రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు స్థానిక సర్పంచ్ పాయం వెంకటేష్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో పలు జట్లు పాల్గొననున్నాయని టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ కొరస నరసింహారావు పలువురు గ్రామపెద్దలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

**పినపాక, ప్రభాతవార్త, మే 12:**



హనుమాన్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. జానంపేట,ఇ బయ్యారం, సీతారాంపురం, మల్లారం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు, హనుమాన్ మాలదారులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మల్లారం గ్రామం గుట్ట మీద కొలువై ఉన్న సి వీరాంజనేయ స్వామి ఆలయం 1966 సంవత్సరంలో నిర్మించగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఆలయ నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి అభిషేకాలు,అర్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.భజనలు, హనుమాన్ చాలీసా పారాయణాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.మల్లారం గ్రామంలో హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు, శోభాయాత్రలు నిర్వహించారు. యువకులు భక్తి గీతాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపులు చేపట్టారు.పండితులు మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, ధైర్యం,సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఐక్యత, ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ హనుమంతుని ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో వట్టి తిరుపతిరెడ్డి,శాఖమూడి సీతారాం, పోలిన పూర్ణచంద్రరావు, మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇర్పా సాంబశివరావు, తాతినేని గోపాలకృష్ణ కట్టా శ్రీనివాస్ రావు, పోలిబోయిన శ్రీనివాస్ రావు దాట్ల మోహన్ రావు పోలెబోయిన రఘుపతి కొమరం రామారావు వెంకటేశ్వర్లు సుమన్ సుధాకర్ రాంబాబు, నవీన్,ఆలయ అర్చకులు కిషోర్ పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- లలిత్ కంగన్ హాల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు పంపిణీ**

**కొత్తగూడెం టౌన్, మే 12 ప్రభాతవార్త:**
కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ సెంటర్ శ్రీ లలిత్ కంగన్ హాల్ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ జయంతి సందర్భంగా అన్న ప్రసాదాలు పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలందరిపై హనుమాన్ దయ ఉండాలని హనుమాన్ దయ వలన అందరూ కూడా ఆయువు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని



హనుమాన్ జయంతి రోజు ప్రసాదాలు పంచడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. ఈ కార్యక్రమములో పవన్, రాహుల్, వర్ధన్, మోహన్ రావు, మహిళలు, వ్యాపరస్థులు పాల్గొన్నారు.

# వీకేసీఎం సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారము చూపిస్తాం...

**- ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

**రుద్రంపూర్, మే 12 ప్రభాతవార్త:**
వీకేసీఎం పిట్ కమిటీ సమావేశాన్ని పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి అధ్యక్షతన ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొనడం జరిగింది. పిట్ కమిటీ సభ్యుల సమక్షంలో సమస్యలు, మ్యాన్ పవర్ సమస్యలు, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, ఆఫ్ లోడింగ్ సమస్యల మీద, డిప్యూటేషన్, ప్రొడక్షన్, ప్రొడక్టివిటి, ప్లేడేస్, మెషినరీ, టూల్స్, స్పేర్ పార్ట్స్ గురించి చర్చించుకోవడం జరిగినది. దీనికి వైఎస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ... వీకేసీఎం సమస్యలు మేనేజ్మెంట్ తో మాట్లాడి సమస్యలను పరిష్కారము చూపిస్తానని, యూనియన్ బలోపేతము కార్మికుల సమస్యలను గౌరవ అధ్యక్షులు జనక్ ప్రసాద్ తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని పిట్ కమిటీకి తెలియజేయడం జరిగినది. ఈ



కార్యక్రమంలో నాయకులు డెప్యూటీ జెనరల్ సెక్రటరీ బి.రాజేశ్వరరావు, విప్లవ రెడ్డి, పోషం శ్రీనివాస్, భరత్, కనకం కుమార్, రామారావు, రాజశేఖర్, రహీమ్, కలవల శ్రీనివాస్, లక్ష్మణ్ రాజు, రాజేంద్ర ప్రసాద్, మెయిన్ ఉద్దీన్, ఫహీం పాషా, శ్రీధర్, శేఖర్ రెడ్డి, జన్ను కుమార్, రాజేందర్, ఎస్ ప్రసాద్ రావు, కాగితపు శ్రీనివాస్, గుతులు నవీన్, పిచ్చయ్య, పిట్ట శ్రీనివాస్, కొలుగూరి వెంకట స్వామి, రాంబాబు, హనుమంతు, డివిడ్ రాజు, అక్బర్, రఫీ, అక్బర్ పాషా, రామకృష్ణ, బాబూరావు, అమృతలాల్, చంద్రశేఖర్, ఐ. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

**పాల్వంచ, మే 12 ప్రభాతవార్త:**



హనుమాన్ జయంతి హనుమంతునికి ప్రీతిపాత్రమైన మంగళవారం రాగా, మంగళవారం పలు దేవాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. పాల్వంచ పట్టణ పరిధి పాత పాల్వంచలోని ఆంజనేయస్వామి దేవాలయంలో, బొల్లోరిగూడెంలోని



రామాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని హనుమాన్ గుడిలో జరిగిన ప్రత్యేక పూజల్లో కొత్వాల దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయ నిర్వాహకులు కొత్వాల దంపతులను శాలువాతో సత్కరించారు. హనుమాన్ జయంతి సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, అయ్యప్పస్వామి దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి, కనగాల రాంబాబు, బేతంశెట్టి వెంకట్, భట్టు మంజుల, బ్యాంకు చారీ, కేశబోయిన కోటేశ్వరరావు, బాడిశ శంకరరావు, గల్ల శోభన్ బాబు, హర్షవర్ధన్, సుంకర వీరభద్రం, కృష్ణ, ప్రసాద్, బూసి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పథకం అమలులో ప్రభుత్వం విఫలం

**- నీటిపథకాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి**

**- ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధుల మంజూరులో సర్కార్ నిర్లక్ష్యం**

**- నీటి సరఫరా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, మే 12 ప్రభాతవార్త:**
ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం, బోర్ల తవ్వకం పనుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జరుగుతున్న నిరక్ష ్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమని చెప్పుకుంటున్న మిషన్ భగీరథ పథకం క్షేత్ర స్థాయిలో విఫలమైందని, పనుల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా నిరక్ష్యం వహిస్తోందని విమర్శించారు.



నిధుల మంజూరు విషయంలో ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆయన నిలదీశారు. నీటి సమస్య పరిష్కారం కోసం తాను అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పక్కన పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలు అల్లాడకుండా నిరంతరం నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నిధుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అయితే ఉన్న వనరులతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అధికారులు తిరుమలేశ్, శివయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# ఇసుక ఆక్రమణ చేస్తే కఠిన చర్యలు...

**- అడ్డుకట్ట వేసిన ఎస్సై రమణారెడ్డి**

**- మొర్రేడువాగు వద్ద ట్రెంచ్ ఏర్పాటు**

**లక్ష్మీదేవిపల్లి, మే 12 ప్రభాతవార్త:**





లక్షీ ్మదేవి పల్లి మండలంలో ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమణారెడ్డి హెచ్చరించారు. మండలంలోని సాటివారిగూడెం గ్రామంలోని ముర్రేడు వాగు నుండి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుందనే సమాచారం తెలుసుకుని పోలీసులు సాటివారిగూడెం పంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక వద్ద చెక్ చేసారు. అక్కడ కొంత ఇసుక డంపు చేసి ఉన్నది అట్టి ఇసుకను వెంటనే పోలీసు వారు స్వాధీనం చేసుకొని చేసుకొని రెవెన్యూ సిబ్బందికి అప్పగించినారు. తర్వాత వెంటనే ఎస్ హెచ్ ఓ లక్షీ ్మదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది అక్రమ ఇసుకను రవాణా చేయకుండా అరికట్టుటకు ఇసుక రవాణా చేస్తున్నటువంటి, ఇసుకను వాగు నుండి తీస్తున్నటువంటి ప్రదేశం దగ్గరలో ఒక ట్రెంచ్ జెసిబి తో తీసినారు. అనంతరం ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతూ... ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడతాయి అని అలాగే మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా ఏదైనా జరిగినట్లయితే దానికి సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శిరీష, ఎస్ఐ రమణారెడ్డి తెలియజేశారు..

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**కొత్తగూడెం, మే 12 ప్రభాతవార్త:**
కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రోగుల సేవలో నిరంతరం శ్రమిస్తూ, వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సుల అంకితభావాన్ని ఈ సందర్భంగా యాజమాన్యం మరియు వైద్య బృందం కొనియాడారు. ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. నర్సింగ్ సిబ్బంది అందరూ తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటామని, రోగులకు నిరంతరం సేవలందిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు నర్సులకు ఆసుపత్రి ఉన్నతాధికారులు ఉత్తమ నర్స్ అవార్డులను అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. "వైద్యుడు చికిత్స అందిస్తే, ఆ చికిత్స విజయవంతం కావడంలో నర్సుల సేవలు ఎంతో కీలకం. సింగరేణి కార్మికుల ఆరోగ్య సంరక్షణలో మీ పాత్ర వెలకట్టలేనిది," అని ప్రశంసించారు. నర్సుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్లు, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బండి సంజయ్ మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి

**- జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**



**చండ్రుగొండ,ప్రభాతవార్త :** మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలని,ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చండ్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ కొడుకు పై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు అరెస్టు చేయకపోవటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని అలాగే బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లమోతు వెంకటనారాయణ , నరుకుల్ల సత్యనారాయణ, భూపతి రమేష్, సోయం రజనీకుమారి, మేడ మోహన్రావు, సూరా వెంకటేశ్వర్లు, సత్య నాగేశ్వరరావు, గాదె లింగయ్య, భూపతి శ్రీనివాసరావు, నరుకుల్ల అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కష్టాలు

**- లింగాల కమల్ రాజు**

**బోనకల్, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుని



రాజు గా చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి అని జడ్పీ మాజీ ఛైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ లింగాల.కమల్ రాజు అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు తో కలిసి నిర్వహించిన రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు అనేక అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేశారని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పారా ప్రసాద్ వేమూరు ప్రసాద్ బందం నాగేశ్వరరావు పెనుకొండ ఏడుకొండలు గద్దల వెంకటేశ్వర్లు జక్రిపోతుల రవీంద్ర బాబు చావా హనుమంత రావు చేపూరి స్వామిదాసు కాకాని శ్రీనివాస రావు రామకృష్ణ కేతినేని సత్యనారాయణ గుండపునేని సుధాకర్ రావు యనమద్ది శ్రీనివాస రావు తేళ్ళూరి రమేష్ నరసింహా రావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

చండ్రుగొండ,ప్రభాతవార్త :





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డులు, సేవల నిర్వహణ విధానాలను పరిశీలించారు.ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము, హెడ్ నర్స్ శోభాశ్రీ, స్టాఫ్ నర్స్ రమాదేవి, సూపర్వైజర్ బుజ్జమ్మ, ఫార్మసిస్ట్ లక్ష్మి ,ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.తనిఖీ అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ పోకలగూడెం సబ్ సెంటర్ పరిధిలో నిర్వహించిన "స్నేహ" కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఎంఎల్హెచ్పీ రమ్యశ్రీ, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పిస్తూ వివిధ ఆరోగ్య సేవలను వివరించారు.

## విద్యా వారోత్సవాలలో భాగంగా బోనకల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రత్యేక తరగతుల ముగింపు



**బోనకల్, ప్రభాతవార్త:** విద్యావారోత్సవాలలో భాగంగా, బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ ప్రత్యేక తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ,రేపటినుండి జరగబోయే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్స్ అందించారు. విద్యార్థుల లో,పరీక్షల ఒత్తిడి నివారణకు, ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు, ఏకాగ్రత పెరగడానికి అధ్యాపకులు పలు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో హాజరు కావాలని, రోజూ ఉదయం, మధ్యాహ్నం, పరీక్షలు జరుగుతాయని విద్యార్థులందరూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ ఆకాంక్షి ంచారు. ఈ కార్య క్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాడ్మింటన్ పోటీల బ్రోచర్‌ను విడుదల చేసిన తుళ్ళూరి



**అశ్వాపురం,ప్రభాతవార్త,మే12:** బాడ్మింటన్ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య మంగళవారం నాడు అశ్వాపురంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మే 23,24 తేదీ లలో బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు కొత్తగూడెం లోని హనుమాన్ బస్తీ లో నిర్వహిస్తున్నామని,ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య చేతుల మీదుగా విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తుళ్ళూరు ప్రకాష్,స్పోర్ట్స్ సెక్రటరీ కందుల శ్రీనివాస్ రావు,జనరల్ సెక్రటరీ అజయ్ కుమార్,సీనియర్ ప్లేయర్ లు శ్రీనివాస రావు,పుల్లారావు,కేశవరావు,మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, చంద్రకళ,సత్యనారాయణ,బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోడి అమరేందర్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 12:**



మండలంలో రైతుల ధాన్యం కొనుగోలు లో వేగం పెంచాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లో మరింత వేగంగా కొనుగోలు ప్రక్రియ సాగించాలని,రైతులు ధాన్యం కాంటా వేయటంలో ఆలస్యం,తేమ శాతం కొలతలో ఇబ్బందులు,చెల్లింపుల ఆలస్యం వంటి అంశాల పై ఆయన మండిపడ్డారు.కొనుగోలు ప్రక్రియ లేకపోవడం వల్ల యార్డుల్లో రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు యార్డుల్లో ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,తూకం, తేమ శాతం విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కాటా పెట్టిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే లోడ్ చేసి మిల్లర్లకు పంపాలని,కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతతో పనులు నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే ప్రభుత్వం,అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని,అదేవిధంగా ఇప్పుడు సాగుతున్న కొనుగోలులో క్వింటాకు 10 కేజీల చొప్పున కోత విధిస్తూ కొనుగోలు జరుగుతున్నాయని ఆధారాలతో సహా బిఆర్ఎస్ నిరూపించటానికి సిద్ధంగా ఉందన్నారు.దీనిని అధికారులు గమనించి రైతులకు సరైన పద్ధతిలో కొనుగోలు నిర్వహించి,తగిన న్యాయాన్ని చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను పెద్దఎత్తున సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగా కాంతారావు



**అశ్వాపురం, ప్రభాతవార్త,మే 12:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం అశ్వాపురం మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని మొండికుంట కేవీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల నాయకులు తాటిపాముల రమేష్ సోదరుడు వీరనాథ్ సాహిత్యల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, రామగిరి భాస్కర్, డాక్టర్ బాబు, పాటి మన్మధ రెడ్డి, శ్రీను, రాఘవులు, సీతారాములు, వెంకన్న, లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు...

- క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి
- ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత కలెక్టర్లదే
- గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలి
- ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు...
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**కొత్తగూడెం, మే 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు. మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కి తెలిపారు . గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని చెప్పారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు



**పాల్వంచ, మే 12 ప్రభాతవార్త:** పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఆవరణలో ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి కి ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఆరుట్ల పనిరాజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, హోమము నిర్వహించి తరువాత జయంతి వేడుకలకు హాజరైన భక్తులచే తమలపాకులతో పూజలు చేయించారు. ఉదయం 7 గంటల నుండి భక్త బృందంచే హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. హాజరైన భక్తులందరికీ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగిరి భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకే భద్రయ్య, ఉపాధ్యక్షులు చనుమోలు శ్రీనివాసరావు, కోశాధికారి పిట్ట లక్ష్మారెడ్డి, జయ ప్రకాష్ రావు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి బండ్లముడి విజయలక్ష్మి, సేవాదళ్ అధ్యక్షులు కొండ్రు శివ, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధిలో తుమ్మల పాత్ర కీలకం....

- ఆత్మీయ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చుంచుపల్లి, మే 12 ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, కమ్మ వారి కళ్యాణ మండపంలో రాజకీయలకు అతీతంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ గణేష్, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు కట్ చేసి ఆయన అభిమానులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి లో మంత్రి తుమ్మల అగ్రగామి నిలుస్తారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాక రాష్ట్రం లోనే అవినీతి రహిత ఆదర్శ నేత గా చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తారు గానీ గెలిచిన తరువాత ఏ పార్టీ నాయకుడకి అయిన ఏ పనినైనా చేసి పెడతారని అలాగే నేను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రతిసారీ ఆయన సహాకారం మార్చిపోలేనిదని అలాగే వామపక్షాల తో పొత్తు ధర్మానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన నేత తుమ్మల అని నాలుగురు ముఖ్య మంత్రుల వద్ద పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.. అలాగే ఆయన ఇంకా నలబై సంవత్సరాలు రాజకీయం లో ఉంటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షాబిర్ పాషా, మేయర్ గణేష్, విద్యానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతి శ్రీ, కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, మచ్చా శీను, మోతుకూరి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన అనూష




**పాల్వంచ, మే 12 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 2న గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సామూహిక కీబోర్డ్ కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు. గంటసేపు ఆగకుండా కీబోర్డును ప్లే చేశారు. వీరిలో ప్రతిభ చూపిన 777 మంది మే రికార్డు పుస్తకంలో చోటు దక్కించుకున్నారు. ప్రతిభ చాటిన 777 మంది విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధృవపత్రాలను అందించారు. పాల్వంచ పట్టణానికి చెందిన కండేల్ నతానియేల్ కుమార్తె అనూష హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ ద్వారా మంగళవారం గిన్నిస్ పత్రాలు అందుకున్నారు.

## అర్హులకు న్యాయం చేయండి...

- నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయండి...
- ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్

**కొత్తగూడెం టౌన్, మే 12 ప్రభాతవార్త:** గత కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు కొత్తగూడెం పట్టణంలోని 36 వార్డుల నుంచి నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కార్యక్రమాన్ని ఆనాటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తోపాటు ఆనాటి మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఆనాటి పాలకవర్గం సమక్షంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులకు అనధికారిక చిట్టీలు ఇవ్వడం జరిగింది. అవి అధికారికంగా అనధికారికమా నేటి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ , ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ అన్నారు. నేడు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండ్ల నిర్మాణం జరగకుండానే ఆనాటి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పాలకవర్గం ప్రజలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం జరగడంలేదని వాటిని ఆనాటి ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సిద్ధపడడం బాధాకరమని ఆయన తెలిపారు. ప్రజలను పట్టపగటీలు మోసం చేయడం ద్వారానే ఆనాటి ప్రజా ప్రతినిధులు ఓడిపోయారని పాలకవర్గంలో సైతం పాత కౌన్సిలర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ ఓటమి చెందారని ఆయన తెలిపారు. నేటి ప్రభుత్వం స్థలము ఇందిరమ్మ ఇల్లు పథకంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను పరిగణంలోకి తీసుకోవడం లేదని అది మంజూరైన వారికి ఈ ప్రభుత్వంలో రావని అపోహను ప్రజల్లోకి తీసుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని అవి ఎప్పటిలోపు పూర్తయితాయో అధికారులు ప్రజాప్రతినిధులు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ఇప్పటికే పూర్తి అయిన 3 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే పాలకవర్గ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో చర్చించాలని ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజల సమస్య పరిష్కరించకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేస్తామని. ఇప్పటికే పూర్తి అయి ఉన్న 300 ఇండ్లు ఆక్రమణ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఏఈకి మెమోరాండం సమర్పించారు.



# మంత్రి పదవి నుండి బండి సంజయ్‌ను బర్త రఫ్ చేయాలి

- కేంద్ర మంత్రి కొడుకు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి
- మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, మే 12:**

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పిలుపు మేరకు మణుగూరులో మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ మైనర్ అమ్మాయిపై లైంగిక వేధింపులు చేసినందుకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కూడా చేసి ఇంతవరకు అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. మణుగూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని, ఇంత ఘోరం చేసినటువంటి భగీరథ తండ్రి బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేసి అంబేద్కర్ విగ్రహానికి కేసు పురోభివృద్ధి సాధించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు. అనంతరం మండల, పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి దోస్తీ ఎలా ఉన్నదో ఈ కేసును నీరుగాల్చడం వలన మనకు అర్థమవుతుందని అన్నారు. గతంలో రేవంత్ రెడ్డి ఏ చిన్న విషయం జరిగినా కూడా కనీసం గంటలు గడవకముందే ఆ



కేసుని పురోభివృద్ధి సాధించలేదని అప్పుడున్న బీ ఆర్ఎస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసినటువంటి సందర్భాలు ఎన్నో చూసామని, మరి అప్పుడు ఒక న్యాయం ఇప్పుడు ఒక న్యాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం వీరికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీనివాస్, యాదగిరి గౌడ్ తడికమల్ల ప్రభుదాస్, ఆవుల నరసింహారావు, జావిద్ పాషా, సర్పంచ్ మడి స్వరూప, ఉప సర్పంచ్ పెనుగొండ నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, వార్డు మెంబర్ యదల్లపల్లి శారద, బుద్దుల ప్రసాద్, బూర్గుల సంజీవరావు, వనమాల రాంబాబు, వాయిలాల నరసయ్య, కర్ల వెంకన్న, ముత్యం రమేష్, ఉప్పాక సత్యనారాయణ, లక్ష్మి ꠰ ౖ శెట్టి ప్రసాద్, జక్కం రంజిత్, వద్లూరి రాంబాబు, గంట వెంకటేశ్వర్లు, బోశెట్టి రవి, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# జీనియస్ వరల్డ్ రికార్డ్స్‌లో శృతి ప్రియ ప్రతిభ...

**మణుగూరు, ప్రభాతవార్త, మే 12:**




మణుగూరు పట్టణంలోని మోంటిసోరి పాఠశాలకు చెందిన విద్యార్థిని కీబోర్డు వాయిద్య కళా ప్రదర్శనలో ప్రతిభ చాటింది. మణుగూరు పట్టణంలోని ప్రియా టెంట్ హౌజ్ యజమాని సురేష్ కుమార్తె శృతి ప్రియా స్థానిక మోంటిసోరి పాఠశాలలో చదువుతోంది. ఇటీవల విజయవాడలోని ఓ మ్యూజిక్ స్కూల్లో వివిధ దేశాల నుంచి రెండు వేల మంది కీబోర్డు వాయిద్య కళాకారులు ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ కార్యక్రమంలో ప్రతిభధ్రువపత్రాలను శుక్రవారం మ్యూజిక్ స్కూల్లో జరిగిన కార్య క్రమంలో మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగి నుంచి శృతి ప్రియా అందుకునట్లు తెలిపారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 12:**

మణుగూరులో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం కార్యఅంతర్జాతీయ నర్సుల దినోత్సవంక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు పీ హెచ్ సీ వైద్యులు డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ కేవలం ఒక నర్స్ మాత్రమే కాదు, సేవకు ప్రతిరూపం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి నర్సుకు మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా



ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది

# నర్సులకు ఘన సన్మానం

***మణుగూరు, ప్రభాతవార్త, మే 12:*** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్ )మణుగూరు ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ నర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆసుపత్రి నర్సులను సన్మానించి పూల మొక్కలు అండీజేసి స్వీట్స్ అందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, కళ్యాణ్ కుమార్, మొగిలి



రాజయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించిన సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 12:**

మొండికుంట గ్రామం లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు స్వామి వారికి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో తనకు విజయం వరించినచో 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నానని, ఆ స్వామి వారి కృపా కటాక్షాలతో గ్రామ పంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి ప్రజాసేవ చేసుకునే అదృష్టం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, కాసరబాద



శ్రీనివాస్, ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి రామగిరి భాస్కర్, ఎంగలి బిక్షం రెడ్డి, ఎడ్ల ప్రతాపరెడ్డి, బొడ్డోజు రామాచారి, పాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోసపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 12:**



మణుగూరులో హనుమాన్ జయంతి సందర్భంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పీవీ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఆంజనేయస్వామి ఆలయం లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్న భక్తులకు శివ కామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు సిబ్బంది సత్యనారాయణ, నాగరాజు, షఫీ లతో కలిసి భక్తులకు ఉచిత మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రతినిధులు చిట్టూరు శేషు బాబు , శ్యామ్, గౌరీ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ఊటుకూరు సత్యనారాయణ, నాని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 12:**





మండలంలోని నెల్లిపాక పంచాయితీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు, నెల్లిపాక సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉదయం నుండే ఆలయానికి బారులు తీరారు. ఆలయ పురోహితుల నేతృత్వంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, తమలపాకులతో అర్చనా కార్యక్రమం, హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ ముంద్రు రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆర్థికంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించి ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మీయ సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 12:**



మణుగూరులో అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో మంగళవారం బదిలీపై వెళ్తున్న ఎఫ్ డీ వో సయ్యద్ మక్సుద్ మోహిద్దీన్ కు మణుగూరు ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఏరియా జిఎం రామచందర్, భద్రాద్రి సర్కిల్ సీసీఫ్ డాక్టర్ భీమా నాయక్, భద్రాద్రి డీ ఎఫ్ వో కిష్టాగౌడ్ ,మణుగూరు ఇంచార్జ్ ఎఫ్ డీ వో బాబు నాయ క్ లు హాజరై తొలుత బదిలీపై వెళుతున్న సయ్యద్ మక్సుద్ మోహిద్దీన్ ను పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించి బదిలీ వీడ్కోలు ఘనంగా పలికారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన గణనపై అవగాహన కార్యక్రమం

ఇల్లందు అర్బన్, మే 12, ప్రభాతవార్త:
జన గణన అనేది దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని, ప్రజల సంఖ్య, విద్య ఉపాధి నివాస పరిస్థితి వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయగలమన్నారు. మంగళవారం 22వ వార్డులో కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ పాల్గొని జనగణన సర్వే మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని, 22వ వార్డు ను జన గణనలో మూడు బ్లాకులుగా విభజించి, రోడ్డు మ్యాపులను ఏనుమేటర్, వార్డ్ ఆఫీసర్ లకు చూపించడం జరిగింది. ప్రతి కుటుంబం సరైన సమాచారాన్ని అందించడం వలన ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారులకు చేకూరుతాయని తెలియజేశారు. జనగణన సమయంలో ప్రజలు సహకరించాల్సిన విధానాన్ని ఇంటింటికి వచ్చే సిబ్బందికి సరైన సమాచారం



ఇవ్వాలని అలాగే దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూ మాలేటర్ బొర్ర తులసమ్మ, వార్డ్ ఆఫీసర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

## సేవా రంగంలో నర్సుల పాత్ర అమోఘం

### - ఇల్లందులో ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ డే

ఇల్లందు అర్బన్, మే 12, ప్రభాతవార్త:
మానవత్వమే మతమని, రోగుల సేవే పరమావధిగా భావించే నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని వైద్యులు కొనియాడారు. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా స్థానిక ఇల్లందు ఏరియా హాస్పిటల్‌లో వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నర్సింగ్ వ్యవస్థకు మార్గదర్శి, "ది లేడీ విత్ ద ల్యాంప్" ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని ఆసుపత్రి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

### - ఆకట్టుకున్న ఫ్లోరెన్స్ నైటింగేల్ వేషధారణ

ఈ వేడుకల్లో ఒక నర్సింగ్ సిస్టర్ స్వయంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ వేషధారణలో చేతిలో దీపం పట్టుకుని కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమెను చూడగానే ఆసుపత్రి సిబ్బందిలోనూ, రోగులలోనూ ఒక కొత్త ఉత్తేజం కలిగింది. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కలిసి ఉత్సాహంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్ మరియు వైద్యులు డాక్టర్ జి.రామ్ నివాస్, జి.శేఖర్ మాట్లాడుతూ.. "వైద్యం కేవలం మందులతోనే కాదు, నర్సులు అందించే కనికరం మరియు ఆప్యాయతతో సగం నయమవుతుంది. కరోనా వంటి విపత్కర కాలంలోనూ, సాధారణ రోజుల్లోనూ తమ ప్రాణాలకు తెగించి రోగులకు సేవ చేస్తున్న ఇల్లందు ఏరియా ఆస్పత్రి నర్సింగ్ సిబ్బంది తీరు అభినందనీయం."

### - నర్సింగ్ అధికారులకు సన్మానం

నిరంతరం రోగుల సేవలో తరిస్తూ, విధుల్లో అంకితభావం ప్రదర్శిస్తున్న పలువురు హెడ్ నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లను వైద్యుల బృందం ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ ఫర్జానా, పలువురు హెడ్ నర్సులు, నర్సింగ్ అధికారులు, ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నైటింగేల్ ఆశయాలను కొనసాగిస్తూ, రోగి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని నర్సింగ్ సిబ్బంది ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.





## ముగిసిన ఎన్సిసి వార్షిక శిక్షణ శిబిరం

టేకులపల్లి మే 12 ప్రభాతవార్త:



టేకులపల్లి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈనెల 4 నుండి 13 వ తేదీవరకు11 తెలంగాణ బెటాలియన్ ఖమ్మంకమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర పర్యవేక్షణలో పది రోజులపాటు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ శిక్షణలో భాగంగా ఎన్సిసి క్యాడెట్స్ కి వివిధ రంగాలలో అనగా డ్రిల్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, సైబర్ సెక్యూరిటీ విపత్తు నిర్వహణ, ఫిజికల్ ఫిట్నెస్, యోగా ధ్యానము కమ్యూనికేషన్స్ స్కిల్స్, మరియు హెల్త్ అండ్‌హై జీన్ లాంటి వివిధ అంశాలలో ఎన్సిసి అధికారులు శిక్షణను అందించారుకల్నల్ ఎస్.కె. భద్ర సుదీర్ఘ పర్యవేక్షణలో పది రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో క్యాడెట్లు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

**శిక్షణలోని ముఖ్యాంశాలు:** ఈ శిబిరంలో క్యాడెట్లకు సమగ్రమైన శిక్షణను అందించారు. ప్రధానంగా:సైనిక విన్యాసాలు డ్రిల్, వెపన్ ట్రైనింగ్ (ఆయుధాల వినియోగం), మ్యాప్ రీడింగ్ మరియు ఫైరింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.సాంకేతిక అవగాహన ప్రస్తుత కాలంలో అత్యంత అవసరమైన సైబర్ సెక్యూరిటీపై క్యాడెట్లకు అవగాహన కల్పించారు.సామాజిక బాధ్యత: విపత్తు నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు



అందించాల్సిన సహాయంపై శిక్షణ ఇచ్చారు.ఆరోగ్యం ఫిట్‌నెస్: శారీరక దృఢత్వం కోసం ప్రతిరోజూ వ్యాయామం, యోగా మరియు ధ్యానం నిర్వహించారు. వీటితో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు.

### - కమాండింగ్ ఆఫీసర్ సందేశం

ముగింపు కార్యక్రమంలో కల్నల్ సంజయ్ కుమార్ భద్ర మాట్లాడుతూ.. ఇటువంటి శిక్షణా శిబిరాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కఠినమైన శిక్షణను తట్టుకొని నిలబడడం వల్ల మానసిక స్థైర్యం పెరుగుతుందని, ఇది వారి భవిష్యత్ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్ సీసీ క్యాడెట్స్ దేశభక్తిని పెంపొందించుకోవాలని అందరికీ ఆదర్శంగా ఉండాలని ప్రతి రంగంలో రాణించాలని ముఖ్యంగా ఆర్మీలోకి వెళ్లడానికి ప్రయత్నం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారుల ఏవో లెఫ్టినెంట్ శ్రీలత, పాఠశాల ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవ ,క్యాంప్ అడ్జుటెంట్ సెకండ్ ఆఫీసర్ ఉపేందర్ నాయక్, ఎన్సిసి అధికారులు సుబేదార్ మేజర్ బాల్ బహదూర్ పున్ , ట్రైనింగ్ జేసీవో మాలి నారాయన్, ఎన్సిసి అధికారులు మహేంద్ర, వెంకటేశ్వర్లు,రవి, అపురూప దేవిరాజా గౌడ్, రాజసింహా, రాజమోహన్, రామచంద్ర రావు చిరంజీవి వినోద్ విష్ణు మనోహర్ నాయక్ , నిషా, బాల తేజస్విని, నాగరాజు అశోక్ కుశల్ సింగ్,గణేష్ పాటిల్, జి సి ఐ రేవతి, ఆఫీస్ సూపరింటెండెంట్ పుతిలీబాయ్,ఆఫీస్ సిబ్బంది రవి, కళ్యాణి ,కిరణ్ , చంద్రశేఖర ఎన్సిసి అధికారులు, ఏకలవ్య సిబ్బంది బెటాలియన్ పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మొక్కజొన్న వెంటనే కొనాలి

### - ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులో ప్రదర్శన, రాస్తారోకో

ఇల్లెందు అర్బన్, మే 12 ప్రభాతవార్త:



మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఇల్లెందు మార్కెట్ పరిధిలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించి బుగ్గవాగు సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లెందు మార్కెట్ పరిధిలోని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. లక్షలాది క్వింటాళ్ల మొక్కజొన్న మార్కెట్ కేంద్రాల్లో నిల్వ ఉన్నప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుంచి పంటను కొనుగోలు చేసి నెలరోజులు దాటినా ఇప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మార్కెట్‌లో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పొడుగు నరసింహారావు, కొక్కు సారంగపాణి, ఎండి రసుద్దీన్, డి. ప్రసాద్, బట్టు ప్రసాద్, మోకాళ్ల రమేష్, మూడు మాలు, సూర్ణపాక నాగేశ్వరరావు, కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా హర్జా, ఎట్టి నరసింహారావు, వాంకుడోత్ మోతీలాల్, వాంకుడోత్ శ్రీను, గుగులోత్ రామచందర్, బానోత్ సంతు, ఎల్. చిన్నస్వామి, గూళ్ల సదయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో వంటగ్యాస్ డోర్ డెలివరీకి టెండర్లు ఆహ్వానం

### - మే 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

**ఇల్లందు అర్బన్, మే 12, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో గృహ వినియోగదారులకు ఉపయోగించే హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం సంస్థల వంటగ్యాస్ సిలిండర్లను ఇంటింటికి సరఫరా చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది.గోదాముల నుంచి ఇల్లందు ప్రాంతంలోని వినియోగదారుల ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్లను సరఫరా చేయుటకు అధీకృత డీలర్ల నుంచి యూనిట్ రేట్ విధానం ప్రకారం రేట్ల దరఖాస్తులను కోరుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ టెండర్ దరఖాస్తుల స్వీకరణ గడువును 20042026 నుంచి 18052026 సాయంత్రం 3.30 గంటల వరకు పొడిగించినట్లు వెల్లడించారు. టెండర్‌కు సంబంధించిన దరఖాస్తు రుసుము రూ.102/ను ఇల్లందు ప్రధాన కార్యాలయంలోని ఆర్థిక విభాగంలో చెల్లించి దరఖాస్తు ఫారాన్ని పొందవచ్చని తెలిపారు.పూర్తి చేసిన దరఖాస్తులను 18052026 మధ్యాహ్నం 3.30 గంటలలోపు ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇల్లందు ఏరియా ప్రధాన కార్యాలయంలోని కొనుగోలు విభాగాన్ని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఆసక్తి గల టెండర్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# పోరాట యోధుడు సోయం గంగులు

**దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధరైతంగా పోరాటంలో దమ్మపేట ప్రాంతంలో నాయకత్వం వహించిన కోయ బొబ్బిలి సోయం గంగులు అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం గంగుల వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు సోయం గంగులు ఎంతో ధైర్యాన్నిచ్చికూలీరేట్ల పెంపుదల కోసం, పాలేర్ల జీతాల పెరుగుదల కోసం అనేక ఉద్యమాలు నడిపారని, అక్రమంగా చట్ట వ్యతిరేకంగా ఫారెస్ట్ అధికారులు వసూలు చేసే వాటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నడిపి భూస్వాములకు సింహస్వప్నంగా నిలిచారని అన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న దోపిడీ పోవాలని వారికి గిరిజన చట్టాలు రావాలని రజాకార్ల భూస్వాములను ఎదిరించి ప్రాణాలర్పించిన అమరవీరుడు సోయం గంగుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్క గిరిజన బిడ్డ పునర అంకితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలకన్వీనర్ మురహరి రఘు, సత్యవతి విజయలక్ష్మి, జయ, యశోద, పద్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పదవి నుండి బండిని సస్పెండ్ చేయాలి: బిఆర్ఎస్

**దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:**



మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపైపోక్సో కేసు నమోదు అయినప్పటికీ కాలయాపన చేస్తూ కాపాడే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలని, బండి కుమారుడు భగీరథను వెంటనే అరెస్టు చేయాలని బిఆరఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మందలపల్లి జాతీయ రహదారిపై చేపట్టిన నిరసన కార్యక్రమంలోదొడ్డా రమేష్ మాట్లాడుతూ 17 ఏళ్ల బాలికపై ఇంతటి దారుణం జరిగితే, మూడు నెలల నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పోక్సో కేసుల్లో పేద ప్రజలకు ఒక న్యాయం,నేతల కుటుంబాలకు మరో న్యాయమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం,రావుల శ్రీనివాసరావు, యాట్ల రామదాసు, దారా రాము, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండవ సత్య, అబ్దుల్ జిన్నా పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనం పాల్గొన్న తాటి

**దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:**



దమ్మపేటలో సోమవారం రాత్రి హిందూ ధర్మ సమ్మేళనం శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు స్వయంగా జీప్ నడుపుతూ పాల్గొన్నారు. జీప్‌లో శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ తాటి పక్కన ఆసీనులై భక్తులకుఅభివాదం చేశారు. ఈ శోభాయాత్ర భక్తుల జయజయధ్వానాలు, పూల వర్షం మధ్య శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకుంది. , హిందూ బంధువులంతా ఐక్యంగా ఉండిమన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. స్వామీజీ దీవెనలతో దమ్మపేట ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, హిందు భక్తులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# సిఐటియు ధర్నా

**దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:**

డిమాండ్స్ డే సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సి ఐ టి యు మండల కమిటీ అద్వర్యం లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాద్యక్ములు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ లను తెచ్చిందని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలు తర్వాత అమలు చేయటానికి కంకణం కట్టుకుందని అన్నారు. కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే.నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని 8 గంటల పని దినాలు అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, కార్తీక్, యుగంధర్, సత్యవతి, ఈశ్వరమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల పేరున ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



**దమ్మపేట రూరల్ మే 12 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను మంగళవారం నిర్వహించారు. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి తుమ్మలకు అభినందనలు తెలియజేశారు. మంత్రి తుమ్మల షాదీ ఖానా, కబరస్తాన్ కు రెండు ఎకరాలు స్థలం కేటాయించి ముస్లింలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మజీద్ కమిటీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, మైనార్టీ నాయకులు ఎండి వలి పాషా, ఎస్.కె దస్తగిరి, షేక్ అబ్దుల్ గౌస్, ఇమ్రాన్, మహమ్మద్ సాలార్ పాల్గొన్నారు.

# పేటలో బీఆరఎస్ పార్టీ నిరసన

**అశ్వరావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, అశ్వారావుపేట లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆరఎస్ పార్టీ మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మైనర్ బాలికపై జరిగిన ఘటనలో సాయి భగీరథపై పోక్సో కేసు నమోదైనప్పటికీ, నేటికీ అతడిని అరెస్టు చేయకుండా కాలయాపన చేయడంపై బీఆరఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్‌ను వెంటనే ఆ పదవి నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, నిందితుడిని అరెస్టు చేయడంలో తాత్సారం చేస్తూ బండిని కాపాడే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును కూడా వారు తప్పుబట్టారు. చట్టం ముందు అందరూ సమానమేనని, బాధితురాలైన మైనర్ బాలికకు వెంటనే న్యాయం చేయాలని నాయకులు స్పష్టం చేశారు. నిందితుడిని వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త పల్లె వెలుగు సర్వీస్ ప్రారంభం

## పేటను మినీ బస్ డిపోగా అభివ ద్ధి: ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట అర్బన్, మే 12 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రం కొత్తగూడెంకు వెళ్లేందుకు అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతన కొత్త పల్లె వెలుగు సర్వీస్‌ను మంగళవారం ప్రారంభించారు. బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే జారె జెండా ఊపి బస్సును ప్రారంభించారు.ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గం లోని అనేక మారుమూల గ్రామాలకు సరైన రవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సమయాల్లో ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతూ అధిక ఖర్చులు భరించాల్సి వచ్చేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం గ్రామీణ ప్రాంత మహిళలకు కూడా పూర్తిస్థాయిలో అందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే బస్సు సర్వీసులు లేకపోవడంతో మహిళలు ఆ పథకం ప్రయోజనాలను వినియోగించుకోలేకపోతున్నారని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వెంటనే రవాణా శాఖ అధికారులతో చర్చించి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కొత్త పల్లెవెలుగు సర్వీస్‌ను ప్రారంభించామని వెల్లడించారు. అశ్వారావుపేటను త్వరలోనే మినీ బస్సు డిపోగాఅభివ ద్ధి చేస్తామని, ఈవి బస్సులను అందుబాటులోకి తెస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులనుఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో ఈ కొత్త సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.




# సోయం గంగులు 74 వ వర్ధంతి

**దమ్మపేట రూరల్ మే 12 ప్రభాతవార్త**



:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోయ బెబ్బులి సోయం గంగులు 74వ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఆదివాసి నాయకులు సోయం వీరభద్రం పాల్గొని సోయం గంగులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జమేదారు బంజర గ్రామానికి చెందిన దళ కమాండర్ గా రాజాకార్లు నిజాం నవాబులతో పోరాడి 1948లో పోలీస్ కాల్పుల్లో అమరుడయ్యాడని తెలిపారు. గంగులనుఖి దూ ఖిఅని కోయ భాషలో పిలిచేవారని, దూ అంటే కోయ భాషలో పెద్దపులి అన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడి తన ప్రాణాలర్పించి అమరుడు గంగులని కొనియాడారు. కార్యక్రమంలో ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి





**దమ్మపేట రూరల్ మే 12 ప్రభాతవార్త :**

దమ్మపేట మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ విజయ మహాగణపతి, శ్రీ మర్రి భక్తి ఆంజనేయ స్వామి దేవాలయ మందిరాల్లో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలను రంగురంగుల పూలమాలలతో అలంకరించారు. స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో భక్తులు పోటెత్తారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆ ప్రాంతం మారు మ్రోగింది. ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.సాయి ప్రసాద్ శాస్త్రి ప్రతి ఒక్కరికి గోత్రనామాలు, అర్చన నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న ఆంజనేయస్వామి మందిరంలో భక్తులు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు, సింధూర అలంకరణ, తమలపాకులతో మాలను తయారు చేసి స్వామివారికి అలంకరించారు. 108 సార్లు పారాయణం పూర్తి చేసి స్వామివారి కృప ప్రజల అందరిపై ఉండాలని కోరారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి.స్థానిక శ్రీ విజయ మహా గణపతి మర్రి భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ క్రమంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు అనేక మంది పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# వైరాలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వైరా టౌన్ మే 12 (ప్రభాతవార్త)**

హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద ఉన్న దక్షి ణముఖ దాసాంజనేయ స్వామి దేవాలయాన్ని వైరా పుర ప్రముఖులు మున్సిపల్ టౌన్ వైస్ చైర్మన్ శ్రీ కట్ల సంతోష్ కుమార్, న్యూ లీటిల్ ఫ్లవర్స్ , కరస్పాండెంట్ పోతినేని భూమేష్ చౌదరి దంపతులు, వాణి వివేకానంద విద్యాలయ సంస్థల అధినేతలు చుండూరి కోటేశ్వరరావు దంపతులు, వైరా 12వ వార్డు కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యురాలు శ్రీమతి మాదినేని సునీత మరియు పలువురుభక్తులు సందర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా దక్షి ణ ముఖ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు తాటిముక్కల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు, అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సలహాదారులు చింతనిప్పు వెంకటయ్య, పెద్దిరెడ్డి రామకృష్ణ , ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఆలయ కమిటి చైర్మన్ శ్రీ చావా శ్రీనివాస రావు ,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాపినేని రమేష్ , పెద్దప్రోలు లక్ష్మయ్య , శ్రీ చెరుకూరి శ్రీనివాస రావు , ఎరమల శ్రీనివాస రెడ్డి , ,జాలాది కోటేశ్వరరావు , జాలాది తిరుపతిరావు ఆళ్ళ సత్యం ,మిట్టపల్లి కిరణ్ కుమార్ , కొత్తూరి వెంకటరమణ, మేకా నాగేశ్వర రావు, దరిపల్లి మధు , శ్రీహరి రమేష్ చౌదరి , గ్రంధె విశ్వేశ్వర రావు , వూరుకొండ శ్రీనివాస రావు , శ్రీమతి రాయల అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు ఎండగడితే..దప్పికతో మూగ జీవులు గోసపెట్టి చావాలా ..?

**చేపల వేట కోసం గుత్తేదారుల స్వార్థ నిర్వాకం ..**

**చెరువునీటిని వృధాగా బయటికి పంపుతున్న వైనం..**

**ఇరిగేషన్ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నదా..?**

**మూగ జీవుల ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకోలు..**

**కొణిజర్ల మే 12ప్రభాత వార్త :**

మానవుడు సంఘజీవి..కాస్త స్వార్థ జీవిగా మార్పు చెందితే.. మిగతా ప్రాణకోటి జీవుల మనుగడ, ప్రమాదంలో పడి,వాటి బతుకు ప్రశ్నార్ధకంగా మారింది. ఓ ప్రక్క మండే ఎండల ప్రతాపానికి..సకల ప్రాణులకు నీళ్లు దొరక ఊపిరిబిక్కిరౌతుంటే, దానికి తోడు కొందరు గుత్తేదారులు తమ స్వార్థ ప్రయోజనాలకోర్చి



..చేపల వేటకోసం..చెరువుల నీళ్లను వృధాగా బయటికి వదిలడంతో..వాటిపై ఆధార పడే నోరు లేని మూగ జీవులు దాహంతో అల్లాడి చావాల్సిన దుస్థితి నేడు కొణిజర్ల మండలంలో దాపరించింది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రమైన కొణిజర్లగ్రామానికి సామీపంలో ఉన్న చీకటి చెరువును సాగు, ఇతర జీవుల అవసరాల కోసం సాగర్ జలాలతో నింపడం జరిగింది. ఇట్టి చెరువును గతంలో కొందరు గుత్తే దారులు లీజుకు తీసుకొని చేపలు పోసి పెంచడం జరిగింది. కాగా ఇట్టి చేపలను పట్టడం కోసం..సదరు దుత్తే దారులు స్వార్థ ప్రయోజనంకోరి ఇరిగేషన్ అధికారుల నుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా.. చెరువు నీళ్లను వృధాగా బయటికి వదలడంతో..అట్టి చెరువుపై ఆధారపడ్డ పశు పక్షాద మూగజీవులు దాహంతో గొంతు ఎండి అల్లాడి చావాల్సిన దుస్థితి నెలకొంది. కాగా ఇట్టి నిర్వాకం అంతా ఇరిగేషన్ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందనే విమర్శలు ప్రజలు బహిరంగంగా చెప్పడమే.. కాక ఒక్కరిద్దరి ప్రయోజనం కోసం, చట్ట విరుద్ధంగా చెరువులో నీళ్లు లేకుండా చేసి నోరులేని ప్రాణులను బలి తీసుకోవడమేనని తెలిపి,సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చెరువు నీళ్లు బయటికి వదలకుండా ఆపి మూగజీవులు ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా మండలంలో ఉన్న మిగతా చెరువులు కూడా... చేపల వేట కోసం నీళ్లు లేకుండా ఖాళీ చేయడానికి,కొందరు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం..సమస్య పరిష్కరిస్తా.. ఏఈ.. ఇట్టి విషయమై మండల ఇరిగేషన్ ఏఈ నాగేంద్రరాజుని, వార్త ప్రతినిధి వివరణ కోరగా.. రైతుల వ్యవసాయ అవసరాలకు మినహా, మరే ఇతర కారణాలతోనైనా వృధాగా చెరువులో నీళ్లను బయటకు వదలడం చట్టరీత్య నేరం అవుతుందని..అలా ఎవరైనా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే చెర్యలు తప్పవని తెలిపి.. నేటి ఉదయంలోగా సమస్య పరిష్కారంచేస్తానని తెలిపారు.

# పాత లింగాలలో పండుగ వాతావరణం లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**కామేపల్లి, మే 12 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలంగాణ రా ష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మం డలం పాత లింగాల గ్రామంలో మంగళవారం వడ్డే బోయిన రాజేష్ తదితరులు నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.లబ్ధిదారులను అభినందించారు.మరికొద్ది రోజుల్లోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు.అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ కిన్నెర సుజాత నాగ య్య, ఉప సర్పంచ్ గోపి, పల్లెర్ల నరసింహారావు, పల్లెర్ల ప్రసాద్,పంచాయతీ కార్యద ర్శి అనిత, హౌసింగ్ ఏఈ బేబీ, నాయకులు చామంతుల విశ్వనాథం, దొప్ప రమేష్, లావుడియా వినోద్, గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొణిజర్లలో మొక్కజొన్న రైతులు నిరసన

**కొణిజర్ల మే 12 ప్రభాత వార్త :**




మండల కేంద్రం కొణిజర్ల రహదారిపై మొక్కజొన్న రైతుల రాస్తారోకోచేపట్టారు. మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు విధించిన పరిమితిని సడలించి , యధావిధిగా కొనుగోలు, వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైతులు ఆందోళన చేపట్టారు. ఆన్లైన్ చేయడంలో జాప్యం నెలకొనడంతో,పాటు లారీల తీవ్ర కొరతను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ఖమ్మం వైరా జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న తహశీల్దర్ నారపోగు అరుణ రాస్తారోకో వద్దకు వచ్చి రైతులతో చర్చించారు. అనంతరం మార్క్ఫెడ్ డీఎంతో ఫోన్లో మాట్లాడి రైతుల డిమాండ్ ను వివరించారు. టార్గెట్ లేకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని లారీలను వెంటనే పంపించి రవాణా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతుల ఆందోళనలతో రహదారిపై పొడవునా కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు తాళ్లపల్లి కృష్ణతో పాటు రైతులు పాల్గొన్నారు.తక్షణమే రైతులతో చర్చించి సమస్య పరిస్కారం చూపించి తహసీల్దార్ కి, రైతులు హర్షం తెలిపారు.




# ఆలయాల్లోభక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రత్యేక పూజలు హనుమాన్ చాలీసా పఠనం**

**కారేపల్లి మే 12 ప్రభాతవార్త**



హనుమాన్ జయంతిని మండల వ్యాప్తంగా ప్రజలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. తెల్లవారుఝాము నుంచే భక్తులు ఆంజనేయస్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ చాలీసా పఠనం, రామనామ జపం చేస్తూ స్వామినిదర్శించుకున్నారు. మండల పరిధిలోని పేరుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారి వెంకట శాస్త్రి ఆధ్వర్యంలోపరస సోదరులు రాధాకృష్ణన్ రావు రాఘవేంద్రరావు లచే ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి గ్రామస్తులు భారీ సంఖ్యలో ఆలయానికి విచ్చేసి జై హనుమాన్ జైశ్రీరామ్ నినాదాలు భక్తి పరవశ్యాన్ని చాటుకున్నారు. మహిళలు కుటుంబ సభ్యులతో హనుమంతుడికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారుభక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య సభను విజయవంతం చేయండి

**వైరా టౌన్ మే 12 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోటు కళావతి, కార్యదర్శి ఏపూరి లతా దేవి అన్నారు, మంగళవారం వైరాలో ఆహ్వాన పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న వైరాలో కమ్మవారి కళ్యాణమండపం నందు జరిగే తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ,ఈ సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని వారు అన్నారు. ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి తో పాటు పలువురు మహిళా నాయకురాలు పాల్గొనున్నారు అన్నారు. 8 దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో మహిళల పట్ల నేటికీ వివక్ష కొనసాగుతూనే ఉంది అని మహిళల హక్కుల ఉల్లంఘన సంక్షేమ పథకాల్లో కోత విధిస్తూనే ఉన్నారని సమాన పనికి సమాన వేతనం అనేది కేవలం కాగితాలకే పరిమితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొండపాటి రమేష్ యామాల గోపాలరావు పాల్గొన్నారు.

# నేడు కామేపల్లి పాఠశాలలో సర్పంచ్ ల వర్క్ షాప్

**ఎంఈఓ జి.వెంకట్**

**కామేపల్లి, మే 12 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సర్పంచ్ లకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గుగు లోత్ వెంకట్ మంగళవారం తెలిపారు.విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, పథకాలు ఇన్సెంటివ్లను పూర్తిస్థాయిలో వివరించి, పాఠశాలల్లో వి ద్యార్థుల నమోదు పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండల పరిధిలోని సర్పంచ్ లు ఈ వర్క్ షాప్ లో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# సత్తుపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...

**- హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి మే 12 ప్రభాతవార్త:**



శ్రీరామచంద్రుని నమ్మిన బంటు, ధైర్యశాలి, శ్రీ హనుమంతుని జయంతి వేడుకలు సత్తుపల్లి పట్టణముతో పాటు మండలంలో పలు ప్రాంతాలలో ఆంజనేయ స్వామి దేవాలయాలు, రామాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం అయ ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్



నగర్లో ఇటీవల నూతనంగా ప్రతిష్ట చేసిన ఆంజనేయ స్వామి ఆలయం, ఏం సూర్ రోడ్ లోని మెట్ట ఆంజనేయస్వామి దేవాలయం, పట్టణంలో కోదండ రామాలయం, తదితర ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం నుండే ఆలయాల్లో పంచామృతాలతో, పాలాభిషేకం, తమల ఆకు పూజలతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ జయంతి వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరై స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు సాదరంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేయించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహా అన్నప్రసాదాలను ఏర్పాటుచేయగా ఎమ్మెల్యే ప్రారంభించి స్వయంగా భక్తులకువడ్డించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు హాజరయ్యారు.




# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 12:**



మండలంలోని అన్ని గ్రామాల్లో భక్త శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుంచే గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వెంగన్నపాలెం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి, శ్రీ షిరిడి సాయి మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా హోమ పూజలు చేశారు. జూలూరుపాడు, పాపకొల్లు, పడమట నర్సాపురం, కాకర్ల, అనంతారం, రాజారావుపేట, బేతాళపాడు గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు, అభిషేక పూజలను కూడా నిర్వహించారు. చాలాచోట్ల ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు.

# ఇందిరమ్మ పెండింగ్ బిల్లులు ఇప్పించండి..

**- రెవిన్యూ మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్..**

**సత్తుపల్లి మే 12 ప్రభాతవార్త:**

పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్తుపల్లి మున్సిపాలిటీలో మొదటిదశ కింద 350 ఇందిరమ్మ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటివరకు మున్సిపాలిటీలో 60 శాతం పైగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నిర్మాణాలకు పూర్తి చేసుకొని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ద్వారా గృహప్రవేశాలు కూడా చేసుకోవడం జరిగింది. మిగతా 40 శాతం ఇల్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా నిర్మాణాలు పూర్తి అయిన కొన్ని ఇళ్లకు, ప్రస్తుతం వివిధ దశల్లోనిర్మాణాలుకొనసాగుతున్న ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు సకాలంలో మంజూరు చేయాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర రాజధాని



హైదరాబాదులో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, దంపతులు, కౌన్సిలర్ హకీమ్, లు మంగళవారం కలుసుకొని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే లబ్ధిదారులకు రావలసిన బిల్లులను మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# కొనుగోళ్ళకు ఈ 15 రోజులే అత్యంత కీలకం..

**- కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

**- టెలికాన్ఫిరెన్స్ లో కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మే 12 ప్రభాతవార్త:**

రానున్న 15 రోజులు మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లకు అత్యంత కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొక్కజొన్న నిల్వలు, లోడింగ్ పరిస్థితులు, గోడౌన్ల అందుబాటు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో సుమారు 9,300 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వలు ఉన్నాయని, లోడింగ్‌లో జాప్యం ఎందుకు జరుగుతోందనే అంశంపై కారణాలను అధికారులతో సమీక్షి ంచినట్లు తెలిపారు.గోడౌన్ల అందుబాటు కోసం బయ్యారం, ములకలపల్లి, కృష్ణసాగర్, దుమ్ముగూడెం, వాజేడు, వెంకటాపురం, కొత్తగూడెం, బంగారుచిలక ప్రాంతాల్లో నిల్వ సదుపాయాలు అందుబాటులో ఉన్నందున త్వరితగతిన లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో ఇల్లందు ప్రాంతంలోని మొక్కజొన్నను గోడౌన్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్క్‌ఫెడ్, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు, రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రవాణా విషయంలో లోడింగ్ కాంట్రాక్టర్లు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ సహకారం కూడా తీసుకోవాలని తెలిపారు. హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కడైనా గోడౌన్ సమస్య తలెత్తితే తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, పాఠశాల భవనాలు ఇతర అనుకూల భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారిని నియమించి, ఆయా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలనలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజూ కొనుగోలు వివరాలను నిరంతరం నివేదికల రూపంలో అందించాలని, కొనుగోలు పూర్తైన వెంటనే 24 గంటల్లో ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదనపు కలెక్టర్, డిసీఎస్‌వో, డీటీవో, డీఎం సివిల్ సప్లై తదితర అధికారులు ప్రతిరోజూ కొనుగోలు, లోడింగ్, అన్‌లోడింగ్, గోడౌన్ల పరిస్థితి, హమాలీల అందుబాటు, గన్నీ బ్యాగుల సరఫరా వంటి అంశాలను పర్యవేక్షి స్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మహిళా హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం...

**- ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా మసభలను జయప్రదం చేయండి...**

**- లత దేవి, పోటు కళావతి...**

**సత్తుపల్లి మే 12 ప్రభాతవార్త:**

మహిళల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, తెలంగాణ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు అనుబంధం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లత దేవి అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలో సంఘం నాయకులు మహాదేవ లక్ష్మి, సీతఅధ్యక్షతనజరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత డి లిమిటేషన్ పేరుతోటి చట్టసభల్లో మహిళలకు33 రిజర్వేషన్ను అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. బిజెపి పాలనలో మహిళాల పై అత్యాచారాలువిపరీతంగా పెరిగాయి ప్రజలను పరిపాలించాల్సిన పార్లమెంట్ మెంబర్లు వాళ్ల కుమారులు మహిళలపై అత్యాచారాలు చేసి




నిర్దోషులుగా తప్పించుకోవాలని, చట్టాలను దుర్వినియోగం చేసి వాళ్ళ చుట్టాలుగా మార్చుకొని రాక్షస పాలన పరిపాలన సాగిస్తున్నారనీ వారు ఆరోపించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన వైరా పట్టణంలో జరగబోయే సంఘం జిల్లా మహాసభలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి తడికమల యోబు, షేక్ రహిమునిష, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, చిట్టెమ్మ, నాగలక్ష్మి, సుజాత, నాగమ్మ, జారినా, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మీ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీ రామ్.. జై హనుమాన్.. నామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

**- పెనుబల్లి మండలంలో కన్నుల పండువగా హనుమాన్ జయంతి**

**పెనుబల్లి, మే 12,ప్రభాతవార్త:**

జై శ్రీ రామ్.. జై హనుమాన్.. నామస్మరణతో పెనుబల్లి మండలం మారుమోగిపోయింది. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అంజనేయుని ఆలయాలలో, రామలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను వైభోవో పే తంగా నిర్వహించారు. వీఎం బంజర్ గ్రామంలోని శ్రీ అభయంజనేయుని ఆలయం, పెనుబల్లి కుభేర అంజనేయుని ఆలయంలో, శ్రీ కోదండరామస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనీ పుత్రుడుకి ఆకు పూజ, హోమాలు, అభిషేక కుంకుమార్చనాలతో హనుమాన్ చాలీసా పట్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అభయ అంజనేయ



స్వామి ఆలయంలో శ్రీ రామ దూత ప్రత్యేక అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఘనంగా సువర్చలా దేవి అంజనేయుని కల్యాణం....పెనుబల్లి మండలంలో హనుమాన్ జయంతి ప్రత్యేకత సంతరంచుకుంది. పెనుబల్లి బిసి కాలనిలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ కుబేర అంజనేయుని ఆలయంలో సువర్చలా దేవి అంజానేయుని కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పెనుబల్లి మండల కేంద్రానికి చుట్టుపక్కల 100 కీమీ పరిధిలో చూడలేని ఆంజనేయుని కళ్యాణం మహోత్సవం పెనుబల్లి మండల భక్తులకు ఈ హనుమాన్ జయంతి పర్వదినాన సాక్షాత్కరించింది. భక్తులు కళ్యాణం దర్శించి పునీతులైయ్యారు. పెనుబల్లి మండలంలోని ఇతర గ్రామాలలోకి అంజనేయ, శ్రీ రాముని ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:
హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై హనుమాన్, జైశ్రీరామ్, జై జై హనుమాన్ అంటూ భక్తులు భక్తి భావంతో చేసిన నినాదాలు దేవాలయాల్లో మారుమ్రోగి పోయాయి. నేలకొండపల్లి లోని కోనేరు ఆంజనేయ స్వామి దేవాలయం నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలతో పాటు



హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బైరగుట్ట వద్ద గల శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వాహకులు స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలు, సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణం విజయవంతంగా నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ శోభాయాత్రను నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు జెండా



ఊపి ప్రారంభించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంను గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ప్రారంభించారు. అలాగే, గ్రామం లోని పలు ప్రదేశాల్లో గల ఆంజనేయస్వామి మందిరాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతేగాక, మండల వ్యాప్తంగా అన్ని రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

### రైతుకు నష్టం జరగొద్దు: కలెక్టర్

తిరుమలాయపాలెం, మే12(ప్రభాత వార్త)భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారానికే రీ సర్వే చేపట్టామని తెలిపారు. ప్రతి రైతుకు ముందుగా పూర్తి అవగాహన కల్పించి, ఫారం6 ఇచ్చి 15 రోజుల గడువు తర్వాతే సర్వే చేయాలని సూచించారు. కలెక్టర్ కీలక ఆదేశాలు: ప్రతి బృందం రోజుకు 5070 ఎకరాలు సర్వే పూర్తి చేయాలని, ఐదు బృందాలు కలిపి 300 ఎకరాల వరకు లక్ష్యంగా పెట్టుకోవాలని నిర్దేశించారు. ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు



కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు



చేయాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలని ఆదేశించారు. రీ సర్వేతో ఎవరి భూ విస్తీర్ణం తగ్గదని, సర్వే నంబర్ల గందరగోళానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. గ్రామ సభలు నిర్వహించి రైతుల సమస్యలు తెలుసుకోవాలని, అభ్యంతరాల పరిష్కారానికి ఆర్డీఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో బీఆర్ఎస్, బీజేపీలది ముగిసిన అధ్యాయం

### త్వరలోనే కాంగ్రెస్ బూత్ కమిటీల ఏర్పాటు

### డిసిసి అధ్యక్షులు నూతి

నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:
జిల్లాలో బీఆర్ఎస్, బీజెపీ పార్టీలది ముగిసిపోయిన అధ్యాయమని డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ బూత్ కమిటీల ఏర్పాటుతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని చెప్పారు. మంగళవారం భైరవునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిని వెంటనే



అరెస్ట్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బాధిత బాలికకు న్యాయం చేయాలని కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ను ఈ నెలాఖరు లోపు మంజూరు చేయాలని మంత్రి శ్రీనివా సరెడ్డిని కలిసి కోరినట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అన్ని స్థానాలలో విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఖమ్మం మున్సిపాలిటీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. జిల్లాలో అన్ని కమిటీలు ఏర్పాటు పూర్తి చేసిన తరువాత రాహుల్ గాంధీతో ప్రత్యేక సభ ను నిర్వహించాలని కార్యచరణ ను రూపొం దించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణ రావు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధులు బచ్చలకూరి నాగరాజు, అనిల్, రాజశేఖర్, జెర్రిపోతుల అంజిని, నాయకులు గుండు సైదులు, యడవల్లి నాగరాజు, పెద్దపాక ముత్తయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, గోళ్ల శ్రీనివాసరావు, ఉపేందర్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించండి



నేలకొండపల్లి మే 12 ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్పించాలని నేలకొండపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు మంచి సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడిబాట ప్రచార రథం ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ బడిబాట ప్రచార రథం మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు గాను రోజుకు మూడు గ్రామాల చొప్పున పది రోజుల పాటు ప్రచార రథం ద్వారా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఎంఈఓ బి.చలపతిరావు, ఉపాధ్యాయులు రవి, అంజాద్ ఖాన్, గోవిందరెడ్డి, ఉమాదేవి, షాకీర్ బేగం, సిఆర్పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలి

నేలకొండపల్లి మే 12 ప్రభాతవార్త:



యోగాను ని త్యజీవితంలో భాగంగా చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల రెండవ రోజైన మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు యోగా, ధ్యానం, ప్రాణాయామం సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ అధ్యాపకులకు, విద్యార్థులకు యోగా తప్పనిసరని, ప్రాణాయామం, ధ్యానంతో మానసిక ఆరోగ్యం, అంతర్గత సమతుల్యతను మెరుగుపరచడంలో ఎంత ముఖ్యమైనవో వివరించారు. అనంతరం, కళాశాల సిబ్బంది చేత యోగాసనాలు వేయించారు. యోగా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక బలాన్ని మెరుగుపరచడమే కాక, ఒత్తిడి తగ్గించడం, ఏకాగ్రత పెంపొందించడం, భావోద్వేగ సమతుల్యతను సాధించడంలో కూడా సహాయపడుతుందని ఆమె చెప్పారు .నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూలమైన దృక్పథం కలుగు తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా



నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:
గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వెల్లడించారు. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా కొడాలి గోవిందరావు ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండలం లోని వివిధ గ్రామాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కొడాలి గోవిందరావు మాట్లాడుతూ మండలం లోని అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తి గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. తన పై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు. అదేవిధంగా విదేశీ పర్యటను ముగించుకుని స్వదేశంకు వచ్చిన తుంబూరు దయాకర్ రెడ్డిని కూడ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, రాయగూడెం, రాజారాంపేట గ్రామాల సర్పంచ్ లు బోయిన వేణు, రాయపూడి రామారావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, పసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, పాకనాటి కన్నారెడ్డి, సూరేపల్లి ప్రేమ్ కుమార్, చెరుకుపల్లి రాజేష్, మండడి నాగశ్రీను, కర్ల ఆశోక్, కడియాల నరేష్, గరిడేపల్లి రామారావు, పుల్లోజి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో మేజర్ పంచాయతీ

**పాలకవర్గం ఏర్పడి 5 నెలలు కావస్తున్నా నేటికి పట్టింపులేని తనం**

**నిధులు ఉన్నా అభివృద్ధి శూన్యం**

**ముంచుకొస్తున్న వర్షాకాలం సీజన్**

**కాలయాపనకు కారణాలేంటి..**

**సర్పంచి ఉప సర్పంచి మధ్య భిన్నాబిప్రాయలు**

**ప్రజా సమస్యంపై స్పందన కరవు**

**ఇప్పటికే పాలక వర్గంపై ప్రజల్లో అసంతృప్తి**

చర్ల,మే 12 ( ప్రభాతవార్త )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మేజర్ పంచాయతీకి ఓ విషిష్టత ఉంది.ఇక్కడ జరిగే వారపు సంత రాష్ట్ర వ్యాప్తంగా పేరుగడించింది. ఏడాదికి పంచాయితీ వేలం పాటలు దుకాణ సముదాయాల అద్దెలు ఇతర లావాదేవీల ద్వారా సుమారు కోటి రూపాయల నిధులు సమీకరిస్తుంది. అంతటి ప్రాముఖ్యత ఉన్న మేజర్ పంచాయతీ అభివృద్ధిలో ఆమడదూరం ఉంది. జిల్లాలో చిన్న చిన్న పంచాయతీలు నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే మేజర్ పంచాయితీ మాత్రం అబివృద్ధికి ఆమడదూరంలో నిలుస్తుంది అనడంలో అతియోశక్తిలేదు.దీనికి ప్రధాన కారణం గత రెండు దశాబ్ధాలు పాలక మండళ్ల పంచాయతీ అబివృద్ధిని పరిచి వారి వారి వ్యక్తి గత అభివృద్ధికే పాడుపడ్డారన్న విమర్శలు లేకపోలేదు.గత పదేళ్ల పాలనలో పంచాయతీ సొమ్మును కోటి రూపాయల వరకు పాలకులు మింగిన ఆరోపనలు ఉన్నాయి.ఈ వ్యవహారాలపై ఎంక్వైరీలు జరిగిన దిగ మింగిన నిధులు రాబట్టిన సందర్భాలు లేవనే చెప్పవచ్చును.




అభివృద్ధి పై పట్టుకోల్పోతున్న పంచాయితీ

మేజర్ పంచాయతీ కాలక్రమంలో ఎంతో అభివృద్ధి సాదించాలి కానీ నేడు పాలక మండలి ఏర్పడి 5నెలలు కావస్తున్నా ఎటువంటి వృద్ధి కనబడటంలేదు.పంచాయితీలో నిధుల సమస్య ఉందా అంటే అటువంటి సమస్య కనబడటం లేదు. ఇటివల 15 ఫైనాన్స్ ( కేంద్ర ప్రభుత్వ నిధులు) ఫైనాన్స్ 30 లక్షల రూపాయలు, మర్కెట్ ఆశీల్ పశువుల సంత పంచాయతీ కాంప్లెక్స్ అద్దెల రూపంలో మరో 16 లక్షల రూపాయలు నిధులు సమకూరాయి.అట్టి నిధులతో ఈ 5 నెలల కాలంలో సాధారణ పనులు మినహా ఎటువంటి అభివృద్ధి పనులు చేసిన దాఖలు కన్పించడంలేదు.సుమారు 46 లక్షల రూపాయల నిధులు ఉన్నాయా..లేక ఖర్చు చేసారా అనే విషయం స్పష్టతరావాల్సి ఉంది.

**ఎవరిదారి ... వారిదే**

**సర్పంచ్ ఉప సర్పంచ్ మధ్య బేదాబిప్రాయాలు...?**

మేజర్ పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన 5 నెలల్లోనే సర్పంచి ఉప సర్పంచి మధ్య బిన్నభిప్రాయాలు మొదలైయ్యాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.పంచాయతీ వ్యవహారాలలో సర్పంచిని పక్కన పెట్టి ఉప సర్పంచి అన్నీతానై వ్యవహరిస్తున్నాడని ఇలా అయితే మీమెందుకు అని ఎటువంటి పనులు అయినా నాకు తెలియకుండా చేపట్టరాదని సర్పంచ్ పంచాయతీ సిబ్బందిని అదేశించినట్లు తెలిసింది.ఇరువురి మద్య వచ్చిని బిన్న అభిప్రాయాలు తలెత్తడంతో ఇరువురు పంచాయతీ ని పట్టించుకోవడమే మానేసారన్న విమర్శలు లేకపోలేదు. పాలక వర్గం ఏర్పడిన 5 నెలల కాలంలో పంచాయితీ పాలన ఇలా ఉంటే ఇంకా ఏం అభివృద్ధిలోకి తెస్తారో వారికే తెలియాలి.

**సమీపిస్తున్న గడువు..**

వర్షాకాల సీజన్ ప్రారంభానికి ఇంకా 20 రోజులు మాత్రమే మిగిలిఉంది.మేజర్ పంచాయితీలో చేపట్టాల్సి న ముందుస్తు పనులు నేటికి మొదలు కాకపొవడంపై పంచాయతీ పాలక వర్గం ఎంత నిర్లక్షంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీలను మరిచారు. పట్టణ పరిధిలోని ప్రధాన వీధులు దుర్గందం వెద జల్లుతుంది.ఎక్కడ చూసినా చెత్తాచెదారం దర్శన మిస్తున్నాయి.గత మూడేళ్లుగా పంచాయతీ పరిధిలోని డ్రెయినేజీలు మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లుతుంది.ప్రధాన రహదారులపై డ్రైనేజిలను అక్రమించి అక్రమ కట్టడాలు కట్టడం వలన మురుగు నీరు నిల్వ ఉండి దోమలు శైర్య విహారం చేస్తున్నాయి.మురుగునీరు ఎటువెళ్లాలో తెలియని పరిస్థితి.ఇప్పటికే ప్రధాన రహదారుల వెంట ప్రయాణం నరకయాతనగా ఉంది. డ్రైనీజీలను అక్రమించి అక్రమ కట్టడాలు కట్టిన వ్యాపారులపై చర్యలు తీసుకొని మురుగునీరు నిల్వకుండా చూడాలని వర్షాకాల సీజన్ ప్రారంభం అవ్వకముందే మేజర్ లో చేపట్టాల్సి న అబివృద్ది పనులపై పాలక వర్గం దృష్టి సారించి గ్రామాభివృద్ధికి కృషిచెయ్యాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# నిద్రమత్తు... రెండు నిండు ప్రాణాలు బలి

**ఖమ్మం హైవేపై లారీలు ఢీ**

**ఇద్దరు డ్రైవర్లు సజీవ దహనం, క్లీనర్‌కు గాయాలు**

తిరుమలాయపాలెం, మే 12 (ప్రభాతవార్త)



నిద్రమత్తు కారణంగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మేకల తండా స్టేజి వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఎదురుగా వస్తున్న ఆలుగడ్డ లారీని ఢీకొనడంతో ఇద్దరు డ్రైవర్లు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుంటూరు జిల్లాకు చెందిన 57 ఏళ్ల జేమ్స్ వైజాగ్ నుంచి బొగ్గు లోడ్‌తో మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు వెళ్తుండగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 35 ఏళ్ల ప్రకాశం ఆగ్రా నుంచి ఆలుగడ్డ లోడ్‌తో ఖమ్మం వైపు వస్తున్నాడు. నిద్రమత్తులో ఉన్న జేమ్స్ లారీని అదుపు తప్పి ఎదురుగా వచ్చి ప్రకాశం లారీని ఢీకొట్టాడు. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఢీకొన్న వెంటనే బొగ్గు లారీలో భారీగా మంటలు చెలరేగాయి. క్యాబిన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు డ్రైవర్లు బయటకు రాలేక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అయితే ఆలుగడ్డ లారీలో ఉన్న క్లీనర్ శ్రీకాంత్ సింగ్‌కు చిన్నచిన్న గాయాలై ప్రాణాలతో బయటపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.క్షణిక నిద్ర... జీవితాలకు చిచ్చు: కుటుంబ పోషణ కోసం రాత్రంతా లారీ నడుపుతూ వందల కిలోమీటర్లు ప్రయాణించిన ఇద్దరు డ్రైవర్లు క్షణిక నిద్రమత్తుకు బలయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ అనంతలోకాలకు చేరుకోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దట్టమైన పొగలు, మంటలను చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం కారణంగా ఖమ్మంవరంగల్ జాతీయ రహదారిపై రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. జెసిబి సహాయంతో లారీల శిథిలాలను పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. తిరుమలాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, నిద్రమత్తుగా వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి : సీఎం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఖమ్మం ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాకలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 2 లక్షల 22 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 2 లక్షల 78 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ చందన్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జి డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, ఆర్టీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ పరీక్షలు రద్దు

**రాజస్థాన్ కేంద్రంగా ప్రశ్న పత్రాల లీక్**

**ఖమ్మం జిల్లాలో వేలాది మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం**

**అనుమానితులను అరెస్ట్**

ఖమ్మం విద్యా విభాగం మే 12, ప్రభాతవార్త:

జాతీయ అర్హత పరీక్ష (నీట్ యూజీ2026)కు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్ లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి న అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుద చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్డీఏ తెలిపింది. ఈ నెల 3 న జరిగిన పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు.



ఈ మెటీరియల్ రాజస్థాన్లోని సికార్లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది.ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్వర్క్లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమాని తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం జిల్లాలో వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం ఈ పరీక్షలు రద్దు కావడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కష్టపడి చదివి పరీక్ష రాస్తే.. తిరిగి మరోసారి పరీక్ష రాస్తే ఆశించిన మేరకు ఫలితాలు రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరీక్షల కోసం రాత్రింబవళ్లు కష్టపడి చదివి తిరిగి మళ్ళీ చదివి రాయడం అంటే సాధ్యం అయ్యే పని కాదని విద్యార్థులు చెబుతున్నారు. పేపర్ లీక్ అయిన రాష్ట్రాలలో తిరిగి పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడు తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు విఫలం కావడం వల్లనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆశించిన విద్యార్థులకు నిరాశ ఎదురు కావటం విద్యార్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. జాతీయస్థాయి పరీక్షలు నిర్వహించే సందర్భంలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇరవెండిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం

**- వడదెబ్బ నివారణపై అవగాహన**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలోని పల్లె దవాఖానాలో మంగళవారం గ్రామ ఆరోగ్యం, పారిశుద్ధం, పోషకాహారం అసాంక్రమిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండి బాబురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి సమయంలో ఓఆర్ఎస్ వినియోగం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు. అసాంక్రమిక వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి అంటుకోవని, బాధితులను చిన్నచూపు చూడకుండా వారికి మానసిక ధైర్యం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్‌పీ జ్యోతి, ఏఎన్ఎం సుందర వేణి, ఆశా వర్కర్లు, మొదటి వార్డు సభ్యురాలు కేలోత్ దుర్గ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక సాకేతపురిలో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ సన్నిధిలో హనుమజయంతి సందర్భంగా మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాతకాలము నుండి భక్తులు భగవంతునికి అభిషేకము అష్టోత్తరము, ఆకు పూజ ,కాంకర్యాలు చేసి తదనంతరం 108 సార్లు హనుమాన్ చాలీసా భక్తులు భక్తిశ్రద్ధలతో పఠించడం జరిగింది .కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మ గో సామాజిక సేవకులు టి గోవిందరెడ్డి మాట్లాడుతూ మన సనాతన హిందూ ధర్మంలో ఆచార్య వ్యవహారాలు, కట్టు బొట్టు ,ప్రతి హిందువు పాటించాలని హిందువుగా పుట్టి నందుకు గర్విస్తూ నిత్యం గృహాలలో ఆలయాలలో భగవద్గీత ,రామాయణం ,హనుమాన్ చాలీసా ఏదో ఒక భగవత్ నామం పఠిస్తూ పిల్లలతో కూడా పఠించేలా చేస్తూ మన ధర్మాన్ని కాపాడుకోవాలని చూపిస్తూ ప్రతి ఒక్కరూ మన స్త్రీ మాతను ,గోమాతను గౌరవించాలని పూజించాలని ఎక్కడైతే స్త్రీ, గోవు రక్షి ంచబడుతుందో పూజించబడుతుందో అక్కడ ఆ ప్రాంతం పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు వెలిశెట్టి రామారావు, పిచ్చియ్య నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 12:** వెంకటాపురం గ్రామపంచాయతీలో అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఏర్పాటుచేసిన కనీస వసతులను,నదుపాయాలను, ఉపాధి హామీ కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని సందర్శించి త్వరలోనే ఈ నిర్మాణం పూర్తి చేపిస్తానని సర్పంచ్ మడకం మూలమ్మకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడి నరేందర్, గ్రామ ప్రజలు,ఉపాధి హామీ కూలీలు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మొక్కజొన్న వెంటనే కొనాలి

**- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులో ప్రదర్శన, రాస్తారోకో**

**ఇల్లెందు అర్బన్, మే 12: ప్రభాతవార్త;**



మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఇల్లెందు మార్కెట్ పరిధిలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించి బుగ్గవాగు సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లెందు మార్కెట్ పరిధిలోని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. లక్షలాది క్వింటాళ్ల మొక్కజొన్న మార్కెట్ కేంద్రాల్లో నిల్వ ఉన్నప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుంచి పంటను కొనుగోలు చేసి నెలరోజులు దాటినా ఇప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మార్కెట్‌లో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోడుగు నరసింహారావు, కొక్కు సారంగపాణి, ఎండి రసుద్దీన్, డి. ప్రసాద్, బట్టు ప్రసాద్, మోకాళ్ల రమేష్, మూడు మాలు, సూర్యపాక నాగేశ్వరరావు, కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా హర్యా, ఎట్టి నరసింహారావు, వాంకుడోత్ మోతీలాల్, వాంకుడోత్ శ్రీను, గుగులోత్ రామచందర్, బానోత్ సంతు, ఎల్. చిన్నస్వామి, గూళ్ల సదయ్య, గుర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంరక్షణపై బండి సంజయ్ సమాధానం చెప్పాలి

**- బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**



ఇల్లందు, మే 12, ప్రభాతవార్త:కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ ఒక మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు మౌనంగా ఉన్నాయని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.మంగళవారం ఇల్లందులో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు చిలువేరు సత్యనారాయణ, సూర్జపాక సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ.. మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కాపాడేందుకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నారని, అందుకే ప్రభుత్వం ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మహిళా నేతల మౌనంబిజెపి ఎంపీ డీకే అరుణ, రాజ్యసభసభ్యురాలు రేణుకా చౌదరి వంటి నేతలు ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అజ్మీర బావు సింగ్, వీరభద్రం, దాస్యం ప్రమోద్ కుమార్, నెమలి ధనలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- ప్రిన్సిపాల్ సత్యనారాయణ**

**పినపాక,ప్రభాతవార్త,మే 12:**



ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల కేంద్రం పినపాకలో గల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు ప్రథమ సంవత్సరం,మధ్యాహ్నం 2 గంటలకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీఆర్ఎస్‌వీ పోస్ట్‌కార్డ్ ఉద్యమం

**ఇల్లెందు అర్బన్, మే 12, ప్రభాతవార్త:**



విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఇల్లెందులో పోస్ట్‌కార్డ్ ఉద్యమం నిర్వహించారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.బీఆర్ఎస్‌వీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసాని హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన నాయకులు కలిసి ఇల్లెందు తపాలా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తికి పోస్ట్‌కార్డుల ద్వారా వినతిపత్రాలు పంపించారు.ఈ సందర్భంగా కాసాని హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సుమారు రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఈ కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "బీఆర్ఎస్‌వీ ఫీజు పోరుబాట" పేరుతో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో పై చదువులు మరియు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం, 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని విమర్శించారు.విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దే ఉంచుకొని ఇప్పటికీ పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల ముందు గ్రీన్ ఛానల్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీలం రాజశేఖర్, నెమలి నిఖిల్, వాంకుడోత్ బిపిన్ నాయక్, గౌస్ పాషా, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, చాంద్ పాషా, మీర్జా, వార రమేష్ తదితర విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**- బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగేలా చేయాలి**

**గుండాల, మే 12 ప్రభాతవార్త :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మీద మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సరైనది అని బిఆర్ఎస్ గుండాల మండలం అధ్యక్షులు తెల్లం భాస్కర్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్న భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తూ.బండిని కాపాడే ప్రయత్నం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తున్నామన్నారు. బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.